ఆంధ్రపత్రిక చందా వివరాలు

(ఆదివారం నంచితో సహా)	విజయవాడ రూ. పై.	సికింద్రాబాద్ రూ. పై.
సంవత్సరం చందా ...	58—00	66—00
అర్ధ సంవత్సరం చందా ...	29—00	33—00
3 నెలల చందా ...	14—50	16—50
నెల చందా ...	4—88	5—60

తమవిత—సొమ్ము ముందుగా చెల్లించిన వారికే పై చందా రేట్లు వర్తించును.

మదరాసు
బుధవారం
8—8—'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

★★

సంపుటం: 60
సంచిక: 127
పుటలు 4 వెల: 16 పైసలు
విమానంద్వారా 21 పైసలు



అందమైన వజ్రములు
ద్వి గుణీకృతమైన ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీచే యివ్వబడింది
శ్రేష్ఠమైన వజ్రములకు పేరు పొందిన
బా పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రటన్ బజారు, మద్రాసు-3.

అధిక ధరలకు నిరసనగా విజయవాడలో హర్తాళ్

మదరాసు నగర వార్తలు

పాఠశాలల్లో సెక్స్ పాఠాలను బోధించే విషయంపై విద్యావేత్తలలో అభిప్రాయ భేదాలున్నాయని, అందువల్ల ఇటువంటి పథకాన్ని అమలు జరుపే ఆలోచన ఇప్పుడే ప్రభుత్వానికిలేదని విద్యామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ సోమవారంనాడు శాసన సభలో చెప్పారు. జనాభా పెరుగుదలను అరికట్టవలసిన అవసరం గురించి మాత్రం పాఠాలు ప్రాథమిక పాఠశాలల పాఠ్య ప్రణాళికలో చేర్చబడినాయన్నారు. నగరంలో ఆడపిల్లల కోసం మోడల్ స్కూలును ప్రారంభించే ప్రతిపాదన ఒకటి ఉన్నదని చెప్పారు.

* * *

మురికివాడల (పెరుగుదల, తొలగింపు) బిల్లును శాసనసభ ఆమోదించింది. ఈ బిల్లు వల్ల మురికివాడలను మెరుగుపరచడానికీ, తొలగించడానికి భూమి స్వాధీనం చేసుకోవడంలో ప్రభుత్వానికిగల అధికారాలు పెరుగుతాయి.

* * *

వచ్చేవంట తరుణంలో ధాన్యం సేకరణ ధరను పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని ఆహారమంత్రి శ్రీ మన్నె పి. నారాయణస్వామి చెప్పారు.

* * *

శ్రీ కరుణానిధి మంత్రివర్గంపై ఆలోచనలుగల రెండవ మహాజరును, దానికి రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి ఇచ్చిన సమాధానాలను శాసనసభకు సమర్పించకపోవడంపట్ల నిరసనగా అన్నా (ద్రా. ము. క. శాసనసభ్యులు వాకౌట్ చేశారు.

* * *

తమిళనాడు నేతనాల చెల్లింపు (సవరణ) బిల్లును శాసనసభ ఆమోదించింది. ఈ బిల్లు శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ రవాణాశాఖ బస్సుల్లోనూ, ప్రభుత్వ యాజమాన్యంలో రాష్ట్రంలోని రవాణా సంస్థల బస్సుల్లోనూ ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని కల్పిస్తాంది.

* * *

మ్యూబిరాం స్టేషన్‌వద్ద ఈ 3—న సంభవించిన రైలు ప్రమాదంపై బెంగళూరు రైల్వే భద్రతా విషయాల సహాయ కమీషనర్ ఆగస్టు 8 నుంచి దర్యాప్తు ప్రారంభిస్తారు.

* * *

నందనం ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు 1,700 మంది ఆదివారం లాంఛనపు సమ్మె జరిపారు. లేబరేటరీ, వాటర్‌కూలర్ సౌకర్యాలు కావాలని వారు కోరుతున్నారు.

* * *

దక్షిణ రైల్వే మద్రాసు విభాగం కన్‌స్ట్రక్షన్ చీఫ్ ఇంజనీర్ పదవిని శ్రీ ఎం. వి. చలపతిరావు స్వీకరించారు.

* * *

ధరల పెరుగుదలకు, అక్రమనిల్వలను దొంగ వ్యాపారానికి వ్యతిరేకంగా ఆగస్టు 12న అన్నాద్రా.ము.క. తల పెట్టిన పూరేగింపుల్లో, విరివిగా పాల్గొనవలసిందిగా సి.పి.ఐ. రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ ఎం. కల్యాణసుందరం పార్టీ కార్యకర్తలకు విద్యార్థులకు, వ్యవసాయ దారులకు ఇతరులకు ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రదర్శనలు జిల్లా ప్రధాన కేంద్రాలలో జరుగుతాయి.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 7: [illegible]లకు గాలి తీసివేయుటం, తిరుగుడు ఉయ్యాలను రెండు సీటీ బస్సులపై రాళ్లు రువ్వు వాటి అద్దాలు పగులగొట్టడం, పరపాటున తెరచివున్న చిన్న దుకాణాలను మూయించటం మినహా నేడు విజయవాడలో అధిక ధరల వ్యతిరేక హర్తాళ్ ప్రశాంతంగా జరిగింది. అధిక ధరల వ్యతిరేక అఖిలపక్ష సంఘం ఆదేశాను సారం ఈ హర్తాళ్ ఏర్పాటు అయింది.

హోటళ్లు, మార్కెట్లు, ఇతర వ్యాపార సంస్థలు మూసివేశారు. సినిమాలు మ్యాటినీలు వేయలేదు. బ్యాంకులు, ఇతర కార్యాలయాలు ఆర్. టి. సి. డిపోలు మామూలుగా పని చేశాయి. సూపర్‌బజార్ (బ్రాంచీలైన చిన్న దుకాణాలు తెరచారు.

నిన్నటి సూపర్‌బజార్ దుర్ఘటనల అనుభవంతో అధికారులు, పోలీసులు నేడు చాలా గట్టి రక్షణ ఏర్పాటు చేశారు. వీధి వీధిలోను సాయుధ బలగాల శకటాలు తిరుగుతున్నాయి. జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ కొత్త పదవీ బాధ్యతలను గత వారంలోనే తీసుకున్న ఎస్. పి. శ్రీ హెచ్. జె. దొర, డి. ఆర్. ఓ. శ్రీ నారాయణన్ పట్టణంలో శాంతిభద్రతలను స్వయంగా పర్యవేక్షిస్తూ కీలక వ్యాపార ప్రాంతాలను వర్యటించారు.

"వా ఉద్దేశ్యం ప్రజలకు ఇబ్బంది కలుగకూడదు. సూపర్‌బజార్ బ్రాంచీలు అన్నీ నేడు పని చేయాలి. బియ్యం, పంచదార, పప్పులు ంటి. వారికి లభించాలి. అదే వా ప్రయత్నం." వి ఒక చోట విలేఖరులకు తటస్థపడ్డ లెక్చరు అన్నారు.

సూపర్‌బజార్‌ను కూడా రేపు మామూలుగా తెరిపించాలన్న యత్నంలో జిల్లా అధికారులు వున్నారు. పట్నం అంతా నిర్వికారమైనది. పనిపాటులు లేని జనం గుంపులు గుంపులుగా తిరుగుతున్నారు.

130 మంది అరెస్టు

పి. పి. ఐ. [illegible]నుభూతిపరులను, కొంతమంది పంథు విద్యార్థులను నర్సాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విధంగా పోలీసులు [illegible]న్నవారి సంఖ్య 92 మంది అని ఎస్. పి. శ్రీ దొర తెలియజేశారు. నేటి ఉదయం కూడా పట్టణం మొత్తం మీద 0 మందిని సైకిలు రిక్షాల గాలి తీస్తూ వుండగానో, సిటీ బస్సు అద్దాలను పగుల గొట్టుతూవుండగానో లేదా ఇటువంటి అల్లరిచేష్టలు చేస్తూ వుండగానో పోలీసులు పట్టుకున్నారు.

హరాలను చూడబోయిన విలేఖరులకు కనిపించిన కొన్ని దృశ్యాలు: అదుగో గాలి తీయటానికి వస్తున్నారు చిగిపోండి, డబ్బులు ఖర్చయింది అంటూ బాదుగడబ్బులు తీసుకొని మధ్యలోనే ప్రయాణికులను దింపేసిన రిక్షావాళ్లు, నిరాటంకంగా తిరిగే కొన్ని ఆటోలు దుకాణాలవద్ద గుమిగూడే వారిపై బెదిరిస్తూ లాఠీలు గాలిలోనే జుళిపిస్తూ వాళ్లని పొమ్మనిచెప్పే పోలీసులు భాగీరథ్ పుస్తకాలపై నిర్విరామంగా రిగ్గ జన్నాని రంజింపచేసే గారడీలు, గాంధీ నగరం రిక్షాల డిపోలవద్ద వరసగా నిలబడి పోయివున్న వందలాది రిక్షాలు, సూపర్ బజార్ బ్రాంచీల వద్ద క్యూలో బియ్యం కోసం, పంచదారకోసం కోపిగ్గా నిలబడ్డ జనం, వాటిని మూయించటానికి రాకుండా దూరంనుంచే పోయిన వలంటీర్ల దళాలు.

సాడిపంటలకు ప్రసిద్ధికెక్కిన ఈ జిల్లాకి కీలక కేంద్రమైన విజయవాడ ప్రజలకు ఇటవల బియ్యం 180 పైసలకు కూడా దొరకటం కష్టం అయిపోయింది. పాలు లీటరు రెండు రూపాయలకు కూడా దొరకటం లేదు. కూరగాయలువరా కాలం వచ్చినా చేనవిరేట్లకే దొరుకుతున్నాయి. ఈ సంక్షోభంలో నేటి హర్తాల్‌ను ఇక్కడ సామాన్యులు మామూలుగా తీసుకుంటున్నారు.

బసుమతి బియ్యం వేరుశనగ ఎగుమతి

ప్రభుత్వం సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 7: వర్తమాన ఆహారం, శాకత్రైలాల పరిస్థితిలో గూడా బసుమతి బియ్యం శాకత్రైలాల ఎగుమతిని కొనసాగించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం నేడు సమర్థించింది.

బొంబాయిలో సోవియట్ నౌకకు వేరుశనగ ఎక్కించటానికి రేవు కార్మికుల విరాకరణ సంఘటనపై సావధాన తీర్మానమునకు సమాధానం ఇస్తూ ఈ ఎగుమతులు దేశం ఉత్పత్తిలో కొద్ది శాతమేమాత్రమే వుంటున్నవని రవాణా షిప్పింగ్ శాఖల మంత్రి శ్రీ రాజబహదూర్ చెప్పారు. అంతేగాక ఇవి ధనికవర్గం వాడే వస్తువులని, వీని ఎగుమతుల వలన దేశానికి విదేశీ ద్రవ్యం లభిస్తున్నదని అందువలన సామాన్య జనం వాడే అనేక వస్తువుల దిగుమతికి వీలు ఏర్పడుతున్నదని ఆయన చెప్పారు.

ఆహార ధాన్య నిల్వల నిరోధం: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వత్తర్వు

హైదరాబాద్, ఆగస్టు 7: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1973 సంవత్సరపు ఆహారధాన్య నిల్వల నిరోధము వుత్వర్వును జారీచేసింది.

ఈ వుత్వర్వు ననుసరించి ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల వర్తకుం లైసెన్సు, ఆంధ్ర ప్రదేశ్ గోధుమ వ్యాపారం కంట్రోలు వుత్వర్వులక్రింద సక్రమమైన లైసెన్సు వున్నవారుతప్ప మిగతా ఏ వ్యక్తిగాని వ్యక్తిగా గాని లేక ఉమ్మడిగానో కలిసి సమష్టిగాగాని ఏ సమయంలోగాని పరిక్వింటాల్సు తూకమునకు మించిన ఏ ఆహారధాన్యాన్నిగాని, లేక అన్ని ఆహారధాన్యాలు కలిసి 20 క్వింటాల్సుకు మించిగాని అనుమతి పొందకుండా వుంచుకోకూడదు.

ఉత్పత్తిదార్లు, ఈ ఉత్వర్వును ండి మినహాయించబడ్డారనే అపోహ ఒకటి వుంది. దానిని ప్రభుత్వం తొలగిస్తూ, ఉత్పత్తిదార్లు స్వంత భూమి కౌలుకు తీసుకున్న భూములకు సంబంధించి మాత్రం మినహాయించబడ్డారని, వారి దగ్గరవుండే ఇతర నిల్వల నుండి గాదని స్పష్టంచేసింది. ఈ వుత్వర్వులో షరతులను కట్టుదిట్టంగా అమలు జరుపవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించి వుంది.

రాజధానిలో గోదాములపై దాడులు: 351 బస్తాల బియ్యం పట్టివేత: అరెస్టులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 7: సికింద్రాబాదు కంటోన్‌మెంటు ప్రాంతంలో మొన్న రాత్రి పోలీసులు హటాత్తుగా దాడిచేసారు. 40 వేల విలువగల ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకున్నారు. బొలారంవద్దనున్న సదర్ బజార్‌లో ఈ గోదాము వుంది.

ఈ దాడిలో 150 బస్తాలబియ్యం, 21 బస్తాల గోధుమ, 12 బస్తాల రవ్వ, 12 బస్తాల మైదా పట్టుబడినట్లు పోలీసులు తెలియ చేశారు. ఈ సందర్భంగా గోదాము యజమానిని వారు అరెస్టు చేశారు.

డిప్యూటీ పోలీసు కమిషనరు శ్రీ ఎం.ఎన్. మూర్తి అసిస్టెంటు పోలీసు కమిషనరు శ్రీ పి. వి. శేషగిరిరావుల ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహింపబడ్డాయి.

అప్జల్‌గంజవద్ద ఒక శవాణాసంస్థ గోదాముపై జరిగిన మరో దాడిలో 201 బస్తాల బియ్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడి అసిస్టెంటు పోలీసు కమిషనరు శ్రీ బాబూరావు ఆధ్వర్యంలో అప్జల్‌గంజ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యశ్వంతరావు జరిపారు.

శ్రీ పి. ఎన్. సత్యనారాయణ యాదవ్ నాయకత్వంలో నగర యువ జనకాంగ్రెసు ధరలపెరుగుదల వ్యతిరేక సంఘానికి చెందిన నూర్గురు కార్యకర్తలు నిన్న చార్మినారు పోలీస్టేషన్‌లో ఒక బియ్యం అంగడికి పూరేగింపుగా వెళ్ళి రూపాయికి కిలో బియ్యం అమ్మాలని ఆ అంగడి యజమానికి చెప్పి వప్పించారు. పేద ప్రజలు వరుసకట్టి నిలబడితలోకిలో కొనుక్కున్నారు. అవిధంగా బదు క్వింటాళ్ళ బియ్యం అమ్మబడింది. బియ్యం అమ్మకం ప్రశాంతంగా జరుగుతూ ఉండగా పోలీసులు అక్కడకు వచ్చి శ్రీ పి. ఎన్. సత్యనారాయణయాదవ్‌ను, శ్రీ బి. ఎల్. తాయులు, శ్రీ ఎం. పాండు, మరో లొమ్మండుగురిని అరెస్టు చేశారు.

కాంగ్రెసు సోషలిస్టు ఫోరం మాజీకన్వీనరు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, ఎం. ఎల్. ఎ. ఒక ప్రకటన చేస్తూ ఈ అరెస్టులను ఖండించారు. సరుకు దాచివేసేవారిని అరెస్టు చేయడానికి బదులు పోలీసు అధికారులు దాచి వేయబడిన సరుకును బైట పెట్టించేవారిని అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆయన చెప్పారు. నగర యువజన కాంగ్రెసు కార్యకర్తలను బేషరతుగా తక్షణం విడుదల చేయాలని ఆయన కోరారు.

మధ్యప్రదేశ్‌లో పరిస్థితి

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యంలో జరిగిన ఆందోళన సందర్భంగా మధ్యప్రదేశ్‌లో నిన్న మొత్తం రెండువేలమంది పార్టీ సభ్యులు నిర్బంధింపబడ్డారు.

ఇందోర్ నగరంలో నిన్న అనేకచోట్ల దుకాణాలు లూటీ చేయడం జరిగింది. చౌక ధరలకు నిత్యావసర వస్తువులు అమ్మమని వ్యాపారస్థులపై వత్తిడి చేయడం జరిగింది. ప్రభుత్వ పాల డిపోపై ఒక గుంపు దాడిచేసి పాలబుడు అపహరించారు.

ఒక్క భోపాల్‌లోనే 800 మంది అరెస్టయినారు. విధాన్‌సభకు ఎదురుగా ప్రదర్శనలు జరిపిన 200 మంది పీరిలో ఉన్నారు. ఇండోర్, ఉజ్జయిని, జబల్‌పూర్‌లలో కూడా అరెస్టులు జరిగాయి. విధాన్‌సభలో కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ హెూమిదాజీతో పాటు నలుగురు శాసనసభ్యులు అరెస్టయినారు. వీరి అరెస్టుపై సభలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సభా హక్కుల తీర్మానానికి సభాపతి అనుమతి నిరాకరించారు.

ఇండోర్‌లో ఉద్రిక్తత నెలకొన్న పారిశ్రామికప్రాంతంలో సంఘ వ్యతిరేకులు ఒక సాయుధ పోలీసును పొడిచి గాయపరిచారు. పోర్టుప్రాంతంలో ఒక రొట్టెల దుకాణాన్ని గుంపులు దోచుకున్నాయి. రైల్వేయార్డులో ప్రవేశించడానికి యత్నించిన మూకలను సకాలంలో పోలీసులు జోక్యం చేసుకుని నిలిపివేశాయి. మరోచోట ఆందోళనకారులు ఒక మిఠాయి కార్ఖానాను దోచుకున్నారు. మరో బేకరీపై బడి రెండు బండ్లనిండా వున్న రొట్టెలను తీసుకుపోయారు.

పరిస్థితిని అదుపు చేయడానికి సరిహద్దు భద్రతాదళం రప్పించబడింది.

జబల్‌పూర్‌లోని ఆహార ధాన్యాలమార్కెట్ ప్రాంతంలోను, మరో వ్యాపార కేంద్రంలోను కమ్యూనిస్టుపార్టీ వాలంటీర్లు చేరి ధరల పెరుగుదలకు, నిరుద్యోగానికి నిరసనగా నినాదాలు చేస్తుండగా 57 మందిని అరెస్టు చేయడం జరిగింది.

ఈరోగా ఆహార ధాన్యాల, నూనెగింజల వ్యాపారుల సంఘం ప్రతినిధులు కలెక్టరును కలుసుకుని ఆహార ధాన్యాలు, పప్పులు, వంట నూనెలు వచ్చే మూడు నెలలపాటు లాభం నష్టంలేని పద్ధతిలో అమ్ముతామని హామీ ఇచ్చారు.

తమ గోదాములను పరిశీలించి అనుమతి లేకుండా సరుకుదాచివుంటే దానిని స్వాధీనం చేసుకుని, రక్షణ నిబంధనలక్రింద తమపై చర్య తీసుకోవలసిందిగా వారు కలక్టరును కోరారు.

బీహార్ ప్రభుత్వ నిర్ణయం

దొంగనిల్వలుచేసి, అధిక ధరలకు అమ్మి, అక్రమ లాభాలు సంపాదించడానికి ప్రస్తుత ఆహార క్లిష్ట స్థితిని ఉపయోగించుకుంటున్న వారిపై రక్షణ నిబంధనలక్రింద చర్య తీసుకోవాలని బీహార్ ప్రభుత్వం నిశ్చయించిందని రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ నిన్న శాసనసభలో తెలియచేశారు.

రష్యా ఓడపై ఆంక్ష రద్దు

అఖిల భారత రేవు కార్మికుల సమాఖ్య విధించిన షరతులకు రష్యాకు వేరుశనగకాయలు ఎగుమతిచేసే వ్యాపారస్థులు అంగీకరించడంతో, బొంబాయి రేవు కార్మికులు రష్యా వోడ 'స్లావాట్'పై విధించిన ఆంక్షను రద్దు చేశారు.

నగరంలో వేరుశనగ నూనె కొరతతో ప్రజలు బాధ పడుతుండగా విదేశాలకు వేరుశనగకాయలు ఎగుమతి చేయడానికి వ్యతిరేకంగా గత 3 వ తేదీన ఈ ఆంక్ష విధించబడింది.

ఎగుమతి కాకుండా తమవద్ద నిలిచిపోయిన సుమారు 2500 టన్నుల వేరుశనగకాయలను గానుగాడి నూనె తీసేందుకు ప్రభుత్వం సూచించిన మిల్లుకు ఇవ్వడానికి వ్యాపారస్థులు అంగీకరించారు.

రష్యా వోడపై విధించిన ఆంక్ష ఆ దేశం ప్రజలకుగాని, ప్రభుత్వానికిగాని వ్యతిరేకంగా తలపెట్టినట్టిదికాదని రేవు పనివాళ్లు సమస్యా అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కుల్‌కర్ణి ఒక ప్రకటనలో తెలియచేశారు.



ఆంధ్రలో రాష్ట్రపతిపాలన కొనసాగింపు: మంత్రివర్గసహచరులతో ప్రధానిసంప్రదింపులు

న్యూఢిల్లీ, ఆగస్టు 7: రాష్ట్రభవిష్యత్తుపై ఏర్పడిన సమస్యా పరిష్కారానికి జరుగుతున్న ప్రయత్నాలు కొనసాగేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలనను మరో ఆరునెలలు పొడిగించే అవకాశం కనిపిస్తాంది.

ప్రస్తుత రాష్ట్రపతి పరిపాలనాకాలం సెప్టెంబరు 4 తో ముగుస్తుంది. దానిని ఆపైన పొడిగించాలంటే ప్రభుత్వంఆలేదీలోగా పార్లమెంటు ఆమోదాన్ని పొందవలసి ఉంటుంది.

పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేబాధ్యత ఆంధ్ర—తెలంగాణా నాయకులు మీదనే ఉన్నదని కేంద్రం అనేక పర్యాయాలు వ్యక్తంచేస్తూ వుంది.

మొన్న నిక్కడ ఆంధ్ర పరిస్థితిపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ సీనియర్ మంత్రివర్గ సభ్యులతో చర్చలు జరిపారు ఈ చర్చలలోహెూంశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ఆర్థికశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ప్రణాళికా శాఖ మంత్రిశ్రీ డి. పి. ధర్‌లు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. వి. సరీన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధి చట్టానికి సవరణకై సూచన

ఖాళీగా ఉన్న రాష్ట్ర శాసన సభలు, పార్లమెంటరీ స్థానాలకు ఉపఎన్నికలు జరపడానికి కాలవ్యవధి నిర్ణయిస్తూ ప్రజాప్రతినిధి చట్టాన్ని సవరిస్తామని ప్రభుత్వంనుండి హామీ కోరేందుకు లోక్‌సభలో ప్రతిపక్షాల పక్ష సభ్యులు నిన్న విఫలప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ లో ఉపఎన్నికలు జరిపి ఆంధ్ర ప్రదేశ్ విభజనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవచ్చునని కొందరు సభ్యులు సూచించారు. తాత్కాలికంగా సస్పెన్షన్‌లో శాసనసభ ఉన్నప్పుడు ఉపఎన్నికలు జరుపరాదని ఎక్కడా లేదన్నారు.

ఎన్నికల సంఘం పాలక పక్షానికి బద్ధమై పనిచేస్తున్నారని, దేశంలో రాజకీయ వాతావరణం పాలక పక్షానికి వ్యతిరేకంగా ఉన్నందున ప్రభుత్వం ఉప ఎన్నికలను వాయిదా వేస్తున్నదని కొందరు ఆరోపించారు.

ప్రజా ప్రతినిధుల చట్టానికి చేయదగు సవరణ సూచించేందుకు ఏర్పాటైన సంయుక్త సంఘం ఈ విషయమై ఏమీ మాట్లాడలేదని ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులు చెపుతూ న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే తెలియ చేశారు. ప్రస్తుత సమావేశంలో అందుకు సంబంధించినబిల్లు చర్చకు వచ్చి నప్పుడు సభ్యులు సవరణలు సూచించవచ్చునన్నారు.

అంతరిక్షంలో వ్యోమగాముల నడక

కేప్‌కెన్నెడీ, ఆగస్టు 7: వ్యోమగాములు మేజర్ జాక్‌లేస్మా, డాక్టర్ వోల్స్‌గారియెట్ నిన్న అంతరిక్షంలో ఆరుగంటల 31 నిముషాలసేపు నడిచి, కొన్ని కొత్తప్రయోగాలు జరిపి అంతరిక్ష పరిశోధనాగారం 'స్కయి లాబ్' చేరుకొన్నారు. మూడవ వ్యోమగామి ఆలన్ బీ అంతసేపూ 'స్కయిలాబ్' లోనే వుండి సహచరుల కృషిని తిలకించారు.

లేస్మా, గారియట్‌లు ముందు అంతరిక్ష పరిశోధనాగారంపై కొత్త ఆచ్ఛాదనం పెట్టారు. రెండు కంట్రోలు యంత్ర విశేషాలకు చిల్లులువడ్డవన్న భ్రాంతిపై లేస్మా పరిశీలనలు జరిపారుకాని అటువంటి తీవ్రమైనదేదీ ఆయనకు కనిపించలేదు. ఏదీ కారుతున్నట్టు కనిపించలేదు.

ఆహార ధాన్యాల వర్తకులకు పరపతి సౌకర్యాలు తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 7: ఆహారధాన్యాలతోకు వ్యాపారులకు పోయినేడు జూన్ మాసం నుండి పరపతి సౌకర్యాలు తగ్గించ బడుతున్నట్టు ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో ఒకరి ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

జాతీయం చేయబడిన బ్యాంకులు ఆహార ధాన్యాల టోకు వ్యాపారులకు ఋణాలను ఇస్తున్నాయా అని శ్రీ కాళీ ముఖర్జీ ప్రశ్నించారు. ఆహార ధాన్యాలపై ఇవ్వబడిన మొత్తం అడ్వాన్సులు పోయినేడు జూన్‌లో రు. 98 కోట్లు ఉండగా అవి 1973 మార్చిలో రు. 42 కోట్లకు తగ్గిపోయాయని శ్రీ చవాన్ చెప్పారు.

మార్చి తర్వాతి లెక్కలను తాను సంపాదించలేకపోయాయని, వాటిని సంపాదించడానికి ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు.

ఇరిగేషను పంపులకు రైతులకు కావలసిన తేలిక డీసెల్ నూనె విషయంలో అవసరాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో వచ్చే రద్దీ తరుణాలకి సకాలంలో బఫర్ నిల్వలు సృష్టించ బడుతున్నట్టు పెట్రోలియం, రసాయన నికాల మంత్రి శ్రీ డి. కె. బారువా నేడు లోక్‌సభలో తెల్పారు.

ఇందుకు నిల్వ సదుపాయాలను పరిశీలించి వాటిని ఎక్కువచేయడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

తేలిక డీసెల్ నూనె, హైస్పీడ్ డీసెల్ నూనెలలో కొరత కొద్దిగా మాత్రమే ఉన్నదని శ్రీ బారువా వివరించారు.

రైతులకు సబ్సిడీ ధరలకు డీసెల్ నూనెను సప్లయ్ చేసే ప్రతిపాదన నేదీ ప్రభుత్వం ముందు లేదని ఆయన తెల్పారు.

అణ్వస్త్ర పరీక్ష?

ఉప్పాలా, ఆగస్టు 7: నిన్న నిక్కడ ఉప్పల పరిశోధనాగారంలో భూమి అదిరిన జాడలు కన్పించాయి. సోవియట్‌రష్యా పూరిల్ పర్వత ప్రాంతంలో భూగర్భంలో అణ్వస్త్ర పేటువరీక్ష జరిపి వుండవచ్చునని, ఈ అదుదుకు అదికారణమై వుండవచ్చునని పరిశోధనాగార ప్రవీణులు అభిప్రాయ పడుతున్నారు.

ఆగష్టు 9 విడుదల
ఉదయం ఆటకు

పెద్దజమీందారు వారసుడు. తన ఇష్టప్రకారం జీవితం గడుపుతాడు. కాదనటానికి ఎవడికి హక్కుంది? ఎవడో గాలికి కొట్టుకొచ్చిన గడ్డిపరక తనమీద పెత్తనం చలాయించడమా! వాడి చేతి నుంచి తాను డబ్బు తీసుకోవడమా? తండ్రికి వాడుంటేనే ఇష్టమైతే వాణ్ణే ఇంట్లో ఉండనీ, పొమ్మనీ - తానుమాత్రం, ఆ ఇంట్లో ఒక్కక్షణం ఉండడు. గొప్పంటి బిడ్డల పొరుపరకూడా గాస్తుగానే వుంటుంది. అయితే ఇన్నాళ్ళు తాను ద్వేషించిన అపరాధి వ్యక్తి ప్రేమాస్పదుడైన తన అన్నే అని తెలిస్తే, ఆ మనసు ఎంతగా క్షోభిస్తుంది? ఆమనిషి ఎంత పశ్చాత్తాప పడతాడు?...

కొత్త తరహా పాత్రలో మా అభిమాన నటుడు కృష్ణ నటించిన చిత్రం!

కృష్ణ సమర్పించు
పద్మాలయా పిక్చర్స్
దేవుడు చేసిన మనుషులు
దర్శకత్వం: మీర్మాచందర్రావు
సంగీతం: జి. ఆదినారాయణరావు
త్రిపురనేని మహారథి రమేష్ నాయుడు
YARAKANANA

సమ్మె విరమించితేనే సంభాషణలు: రైల్వేమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7: లోకోసిబ్బంది కష్టనిష్టురాలపై చర్చలు ప్రారంభం కావడానికి ముందు వారు సమ్మె విరమించాలని రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు పునరుద్ఘాటించారు.

"సన్నెండు గంటలకు సమ్మెను విరమించివ్వండి. 12.15 గంటలకు అరెస్టయినవారి విడుదల ప్రారంభం కాగలదు" అని లోకో సిబ్బంది సమ్మె వల్ల ఏర్పడిన పరిస్థితిపై రాజ్యసభలో ప్రతిపాదింపబడిన సావధానతీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి తెలియ చేశారు.

ప్రారంభంలో మంత్రి తమ ప్రకటనలోను, తదుపరి సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినప్పుడు సమ్మె వెంటనే విరమించమని లోకో సిబ్బందికి పెక్కుసార్లు విజ్ఞప్తి చేశారు.

సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితి ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తాందని చెప్తూ, సమ్మెనందర్భంగా ఏవరినైనా ఏవిధమైన చర్యలూ తీసుకోబడవని సభకు హామీ ఇచ్చారు.

రీర్మాణంపై జరిగిన 80 నిముషాల చర్చలో సమ్మె పరిస్థితిపై వివిధ పక్షాల సభ్యులు వెల్లడించారు అభిప్రాయాలు ప్రకటించారు. ఈ సమ్మె త్వరగా పరిష్కారం కావాలని అందరూ అంగీకరించారు.

మార్క్సిస్టు, కమ్యూనిస్టు సభ్యులు మంత్రి తమ నిర్ణయం నిదానే పునరాలోచించి విధించుకుంటూ సంప్రదింపులు ప్రారంభించాలని కోరగా, కొద్దిమంది జెడిరిలు లకు దేశాన్ని లొంగదీయరాదని, మంత్రి గట్టిగా వ్యవహరించాలని కాంగ్రెస్ సభ్యులు కోరారు.

దేశ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేయడానికి దక్షిణదేశాలవారితోను, సి. ఐ. ఏ. తోను రైల్వేబోర్డు కుమ్మక్కు అయిందని చర్చను ప్రారంభిస్తూ మార్క్సిస్టుసభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యమాదన్ ఆరోపించారు. సమస్యను పరిష్కరించాలని మంత్రి ఆసక్తిలో ఉన్నారని అంగీకరిస్తూ షరతులు లేకుండా చర్చలు జరపమని ఆయన కోరారు. వారాయన విజ్ఞప్తికి అంగీకరించగలరన్నారు.

మంత్రిని, రైల్వేబోర్డును వేరువేసిమాట్లాడుతూ, గబ్బుపట్టిపోయిన రైల్వేబోర్డు సలహాను పాటించకుండా మంత్రి వ్యవహరించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా కోరారు.

లోకో సిబ్బంది కార్యాచరణ సంఘం సమావేశం

ప్రస్తుత లోకో సిబ్బంది సమ్మెపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు లోకో సిబ్బంది సంఘం వారి కార్యాచరణ బృందం సమావేశాన్ని ఢిల్లీలో 9వతేదీన ఏర్పాటు చేసినట్లు ఆసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. సధాపతి నేడు మదరాసులో తెలియచేశారు.

ఢిల్లీ ప్రధాన రైలు స్టేషన్‌లోనిప్రయాణికుల విశ్రాంతి గదిలో

గంటల పంచాంగం

ప్రమాది సం. శ్రావణ శుద్ధ దశమి
1973 ఆగస్టు 8 బుధవారం
శుద్ధ దశమి రా. 9–24,
అనూరాధ ప. 9–39, వర్జ్యం
ప. 3–58 ల 5–46 కు.
1973 ఆగస్టు 9 గురువారం
శుద్ధ ఏకాదశి రా. 11–58,
జ్యేష్ఠ ప. 12–43, వర్జ్యం
రా. 9–47 ల 11–35 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముం దెల్పన్.
(మహాభారతము)

ప్రమాది సం. శ్రావణ శుద్ధ దశమి
బుధవారం

ఆహార అంగళ్ళపై దాడులు

దేశంలో విన్నో చోట్లనుంచి ఆహార పదార్థాల అంగళ్ళ దోపిడీల గురించి వార్తలు అందుతున్నాయి. ఆకలి బాధచేత ప్రేరేపింపబడినవారి కర్యల సందర్భంలో నీతిని గురించి కూర్చాడలేము. దేశంలో ప్రజల శ్రేయస్సు తప్ప వేరే ధ్యేయం లేదనే వారు అధికారంలోకివచ్చి ఏ విధానాలని అనుసరించటంవలన నేటి ఉస్థితి ఏర్పడిందో అందరూ ఆలోచించి చూడటం అవసరం. ఈ విధానాలని ప్రోత్సహించినవారే నేడు దాటి ఫలితాలపట్ల తీవ్రమయిన ఆసంతృప్తిని ప్రకటిస్తున్నారు. వాటిని అమలుపరచటంలో లోపాలు ఉన్నట్లు మాత్రమే కొందరు వాదిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా ఈ రకం విధానాలు, కనీసం ఆహార పదార్థాల ఉత్పత్తిలో ఫలించ లేదు. దీని సంగతి అటు ఉంచితాము బలపరిచిన విధానాలని అమలు పరిచే బాధ్యతని మీదవేసుకున్న వారు అల్లరులు చెలరేగినప్పుడు కొంతవరకయినా ఉదాసీనంగా చూసి ఊరుకొనటం అర్థంకాని విషయం. సోమవారంనాడు విజయవాడలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సూపర్ బజారు కొందరి ఆగ్రహానికి గురి అయింది. అక్కడ అమ్మబడుతున్న బియ్యం ధర అధికంగా ఉందని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాకి చెందినవారు ప్రదర్శనలద్వారా తెలియచేశారు. ఈ సందర్భంలో పోలీసు వారికీ జనానికీమధ్య సంఘర్షణ ఏర్పడినట్లు తోస్తుంది. ఎవరో కొందరు సూపర్ బజారులోని వస్తువులని కొన్నిటినీ తీసుకుపెళ్లినట్టు వార్తలు తెలుపుతున్నాయి. పోలీసువారు సకాలంలో తగిన చర్యలు తీసుకొనలేదనే అభిప్రాయాన్ని సూపర్ బజారుకి చెందిన వారు వెల్లడించినట్లు కూడా వార్తలు తెలుపుతున్నాయి. విజయవాడ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు తమ పార్టీ మాపర్ బజారు వంటి ప్రజాసంస్థ దోపిడీకి పూనుకొనటం ఊహకి అందని విషయం అన్నారు. ప్రదర్శకులపట్ల సి.ఆర్.పి. వారు విచక్షణలేకుండా ప్రవర్తించారనీ, న్యాయ విచారణ జరుపాలనీ ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ వారికి నేడు అధికారంలో ఉన్నవారి వర్గాలలో మంచి పలుకుబడి ఉందని ఎందరో నమ్ముతున్నారు. ఈ పలుకుబడిని వాడి ప్రభుత్వ సంస్థలలో ధరలని తగ్గించటానికి ప్రయత్నించటం బహిరంగ ప్రదర్శనలకన్నా, అల్లరిజడికి దారితీసే చర్యలకన్నా ఎక్కువ ప్రయోజనకరం అనుకుంటే తప్పు కాదు. దేశంలో ఏర్పడిన ఆహార పదార్థాల కొరతలు ఇటువంటి వాటివలన తీరిపోవు.

సరయిన ఆహారం లేక ఏటా 10 లక్షల మంది పిల్లల మరణం

న్యూఢిల్లీ, ఆగస్టు 7: పుష్టికరమైన ఆహారలోపం కారణంగా దేశంలో ఏటా దాదాపు 10 లక్షలమంది నవికందులు మరణం పాలవుతున్నారని ఆరోగ్యశాఖకు అందజేయబడిన లెక్కలలో తెలుపబడింది.

విద్య—సాంఘిక సంక్షేమశాఖ ఉపమంత్రి శ్రీ అరవింద్ నేరుగ్ నేడు లోక్ సభకు ఈ లెక్కల వివరాలు సమర్పించారు. శ్రీ బి. వై. కృష్ణన్ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో వైద్య పరిశోధన విషయాల భారతీయ మండలి ఇతర సంస్థలు సాగించిన పరిశీలనలను బట్టి చూడగా సమాజంలోని పేద వర్గాలలో ముఖ్యంగా గర్భిణులు,పిల్లలు ఈ ఆహారలోపానికి గురియవుతున్నట్టు స్పష్టమయిందని చెప్పారు. గిరిజన ప్రాంతాలలోను మురికి వాడలలోను ఈ పేద వర్గాలకు పుష్టికరమయిన ఆహారం సమకూర్చే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు.

శ్రీ నరూపాండే కిచ్చిన సమాధానంలో ఈ కార్యక్రమం మరో కార్యక్రమం కింద ఇప్పటివరకు రు. 35 కోట్లు, 44 లక్షల 42 వేలు ఖర్చయిందని వెల్లడించారు.

గర్భవతులు, పసిబిడ్డల తల్లుల, ఆరేళ్ళలోపు వయసుగల పసి పిలల విషయంలో శ్రద్ధ వహించటానికి సంబంధించిన ఒక సమగ్ర పథకం రూపొందించ బడిందని శ్రీ నితమ్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే ఈ పథకపు ఖర్చు భూయిష్ఠమా కేంద్రమే భరించాలదని ఆయన అన్నారు.

దేశమంతటా ఒకే విధంగా సమన్వయపరిచాన్ని దశల వారీగా అమలు జరుగుటానికి సంబంధించిన పథకాన్ని ఒకదానిని సమగ్ర అభిప్రాయాల ప్రాతిపదికపై సాధ్యపడ్డ కాలను పరిశీలించి రూపొందించగలమని కేంద్రం ప్రయత్నిస్తున్నదని, విద్యాశాఖ సహమంత్రి శ్రీ అరవింద్ నీతమ్ లోక్ సభలో వెల్లడించారు.

బంగారం (కంట్రోల్) సర్టిఫికేట్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ (సవరణ) బిల్లులు నేడు లోక్ సభ విన్నవి ఆమోదించబడ్డాయి. బంగారానికి పూచీకత్తు నేరుగా ఇచ్చి సెంట్రల్ గా కమిషన్ చేసిన సిఫారసులు ఈ చట్టాల ద్వారా అమలులోకి రానున్నవి.

లూడియానాలోని ఒక ప్రయివేటు ఎరువుల డిపోలో ఎరువుల బస్తాల స్థానే పిల్లల శవాలు కనిపించిన ఉదంతంపై, కేంద్ర దర్యాప్తు సంస్థవారు విచారణ జరుపుతున్నారనీ, ఎరువుల కోసం వచ్చిన రైతులు బొందాలలో తమ పిల్లలని పాతిపెట్టారని తెలియ వచ్చిందనీ కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ లోక్ సభలో వెల్లడించారు. కొందరు సంఘ విద్రోహులు, బికాన్సేరియా ముద్రగల గోతాలలో ఈ మట్టిబెడ్డలు నింపి పంజాబ్‌కు పంపారని ఆయన అన్నారు.

భారత ఆహార కార్పొరేషన్ నిమిత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 4100 టోకు వ్యాపారపు మండీలను ప్రారంభించాయనీ, కేంద్రప్రభుత్వం తానుగా ఒక్క మండీనైనా ప్రారంభించ లేదనీ, శ్రీ షిండే, ఒక ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

దుర్భిక్షం వల్ల దెబ్బతిన్న 14 రాష్ట్రాలకు కేంద్రం గత ఏప్రిలిది నెలలుగా 54 లక్షల 80 వేల టన్నుల ఆహార ధాన్యాలను కేటాయించిందని శ్రీ షిండే మరో ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

ఈ కేటాయింపులో అత్యధిక భాగం మహారాష్ట్రకు (16 లక్షల 80 వేల టన్నులు) లభించగా అతి తక్కువ ఆంధ్ర ప్రదేశ్‌కు (ఒక లక్షా 22 వేల టన్నులు) లభించింది.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో పాండిచేరిలో ఒక కృషి విజ్ఞాన కేంద్రం ప్రారంభించ బడగలదని, శ్రీ షిండే వెల్లడించారు.

5వ ప్రణాళిక కాలంలో గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటివసతులు సమకూర్చుటానికి ప్రభుత్వం రు. 550 కోట్లు కేటాయించబలిందని గృహాలు, నిర్మాణాల శాఖమంత్రి శ్రీ హోం మైతా లోక్ సభలో వెల్లడించారు.

ఈ ప్రయోజనం నిమిత్తం రాష్ట్రాలకు వర్తమాన సంవత్సరంలో 1973—74 లో రు. 1500 లక్షలు కేటాయించబడింది. కిందటేడు రు. 1909. 75 లక్షల విడుదల చేయబడింది.

1970 ఏప్రిల్ నుండి 1973మార్చి వరకూ దేశంలో 646 కంపెనీలు మూత పడ్డాయి. ఇందు 197 కంపెనీలు కోర్టు ఉత్తర్వులద్వారా లిక్విడేట్ చేయగబడినట్టు పని న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే లోక్ సభకు తెలియ జేశారు.

భారత రైల్వేల (సవరణ) బిల్లును రైల్వే శాఖ ఉప మంత్రి శ్రీ మహమ్మద్ షఫీకురేషి నిన్న లోక్ సభలో ప్రవేశ పెట్టారు. రైలు మార్గ అనగా, ఇతర రైల్వే ఆస్తులనుధ్వంసం చేసే వారికి, మరణ శిక్ష విధించే విధంగా కఠినంగా శిక్షలు అమలుపరచటం, టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయటం, ఖైదీగా యితర నేరాలకు కూడా ఈ శిక్షలను పెంచటం జరిగింది.

పాస్‌పోర్టు, ఆగస్టు 7: బళ్ళారిజిల్లా కర్నూలు మహాలక్ష్మి ఆలయాధికారి పద్మశ్రీ సుబ్బలక్ష్మి (సేలంపురం) అధ్యక్షతన ఈ 18 న ఉత్సవం జరుగనున్నది

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

పరివర్తి

సంయద్ధన్తయిన్నుపరితో
పథమే రాక్షసం బలం
శక్నుయాం న తు సంప్రాప్తం
పరంపారం మహోదధేః 28

అప్పుడే నేను నాశక్తి సామర్థ్యాలు చూపవలసి వస్తుంది. రాక్షస బలముతో ఘోరంగా యుద్ధం జరుగుతుంది. ఎంత మంచి నచ్చి మీద పడినా పెద్దరాక్ష ఎదిరించి చంపివేస్తాను. ఆ విధంగా చాలా శ్రమ పడవలసి వస్తుంది. ఆ స్థితిలో సముద్రాన్ని దాటి అవతి గట్టుకి వెళ్ళడం అశక్యం కావచ్చు.

(యుద్ధానికి వచ్చే రాక్షసులు సామాన్యులుగా ఉండరు. బలా పరాక్రమాలు గల దిట్టలు రావచ్చు. వాళ్ళలోనా ఎందరు వస్తారో, అందరితో ఒక్కడను యుద్ధం చెయ్యడం శ్రమకరం. ఆ తరువాత సముద్రాన్ని దాటడం అసాధ్యం అవుతుందని భావం.)

మాం వా గృహ్ణీయురావృత్య
బహవః క్షిప్రకారిణః
స్యాదియం వా గృహీతేతి
మమ చ గ్రహణం భవేత్ 29

నన్నెదిరించి నిల్చే శక్తి సామర్థ్యాలు గల రాక్షసులు రావచ్చు. వాళ్ళు నన్ను మహా వేగంతో ఎత్తుంచి పట్టుకుని బంధించి రావణుడి దగ్గరకు తీసుకొని పోవచ్చు. అప్పుడు ఏమైనట్టు? శ్రీరాముని స్త్రీను వార్తను ఈ దేవికి చెప్పడం జరుగదు. నేను రాక్షసుల చేతుల్లో చిక్కుకోడం—ఆలాటి దుస్థితి వస్తే, నేను సముద్రాన్ని దాటి రావడం, సురాసురులకు తేరి చూడరాని లంకలో ప్రవేశించడం...ఏమి ఫలం?

హింసాభిరుచయో హింస్యు
రిమాం వా జనకాత్మజాం
వివస్వం స్యా త్తతః కార్యం
రామలక్ష్మణయో రిదమ్ 30

ఏప్రాణినైనా హింసించడమంటే యీ రాక్షసులకు పండుగ చేసుకున్నంత వేడుక. ఈమె నమాచారం తెలుసుకోవాలని వచ్చిన రాము దూతనని నన్ను అనుమానించి యీ తల్లిని ఈ దుష్ట రాక్షసులు హింసించవచ్చు. ఒకవేళ నేను ఏదోవిధంగా తప్పించుకుని, పారిపోతాను అనుకొందాము. ఏమి లాభం? ఈమెను వీళ్ళు బ్రతికి ఉండనిస్తే కదా!) అప్పుడేమైనట్టు? మా వానర రాజు సుగ్రీవుని ప్రయత్నమూ, శ్రీరాముని కార్యమూ, ధ్వంసం అయిపోతాయి. (నేనే తొందరపడి పని పాడుచేసిన వాడవుతాను.)

ఉద్దేశే న్మమ మార్దేస్మిన్
రాక్షస్యో పరివారితే
సాగరేణ పరీక్షిప్తే
గుప్తే వసతి జానకీ 31

ఈ లంకకు రావాలంటే ఒకదారీ, తెన్నూ లేదు. చుట్టూ సముద్రం. దానిని దాటి మీదినుంచి రావాలి. ఎవరికి సాధ్యం అది. నేనే తిరిగి వెళ్లడానికి సందేహించవలసి వస్తూంది. ఇక ఈ లంకా నగరానికి నాలుగు ద్వారాల్లోను కావున్నవాళ్ళు, యువదూతల ముంజుట్టు పట్టి యీడ్చి పడగొట్టిన జగజెట్టు ఘోర రాక్షసులు. యిలాటి దురావమూ, దుర్నిరీక్ష్యమూ అయిన చోట ఉన్నాది దేవి.

[సశేషం]

దినఫలం

8—8—1973 బుధవారం

శక సం 1895 శ్రావణ మాసం 17

మేషం:—కొన్ని వ్యవహారాల్లో మీరు వెనుకకుతగ్గడమే మంచిది కాగలదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది.

వృషభం:— వృత్తివ్యాపారాల్లో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. సమయానికి లేదో ఒక విధంగా డబ్బు చేతికివస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సందేహాలు కలుగుతాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. ఆడంబరం కోసం వ్యయంచేస్తారు.

కర్కాటకం:— వ్యాపారంలో నూతనావకాశాలులభిస్తాయి. సాహిత్యకళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

సింహం :— మీ కార్యక్రమాల్లో ఆటంకాలు అధికంగా ఉంటుంది. ఆర్థికస్థితిలో ఆటుపోట్లు తప్పవు. ఇతరుల వ్యవహారాల్లో మొగమాటాలకు లోనై పోవడం తగదు. దైవకార్యాలు నెరవేరుతాయి.

కన్య :— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల :— ఇతరులతో సంప్రదింపులు వ్యాపారాలు లాభిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

వృశ్చికం :— మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సాటివారితో సౌహార్దం బాగుంటుంది.

ధనుస్సు :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో యేవరినీ విశేషంగా నమ్మడం తగదు. అవిశ్రాంతంగా శ్రమపడుతుంది.

మకరం :— మీరు ఖర్చులకు వెనుకాడక ప్రయత్నాలు సలిపిస్తారు. సాహసముతో

(మిగతా 8 వ కాలంలో)

నెల్లూరుకు 400 టన్నుల బియ్యం కేటాయింపు

నెల్లూరు, ఆగస్టు 6: ఒక్కరికు ఆగస్టు నెల కోటాగా 400 టన్నుల బియ్యం కేటాయించారు. ఈ బియాన్ని అమ్ముటకుగాను జిల్లా కలెక్టరు నెల్లూరులో 15 హోల్ డుకాణాలు, కావలిలో 5 దుకాణాలు, గూడూరులో 5 ఏర్పాటు చేశారు.

నెల్లూరులో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున జిల్లాకలెక్టరు శ్రీ హెచ్. కె. బాలు చొరవ తీసుకుని, జిల్లా సప్లయి అధికారి, ఆర్. డి. ఒ., కలెక్టరు, పి.ఎ., వాణిజ్య మండలి ప్రతినిధులను పిలిచి సంప్రతింపులు జరిపారు. వాణిజ్యమండలివారు 500 క్వింటాల్స్ కందిపప్పు, 100 క్వింటాల్స్ పెసరపప్పు, 150 క్వింటాల్స్ పొట్టు శనగ, మినపప్పులు, వేరుశనగనూనె 500 టన్నులు ఇచ్చుటకు అంగీకరించి వాటిని ఆరు దుకాణాలలో అమ్మడానికి కలెక్టరు ఆదేశించారు.

ఈ వస్తువులు సంచదార కార్డుపైన ఇస్తారు. కందిపప్పు 2 కిలోలు మిగిలిన పప్పులు ఒక కిలోవంతున అన్నయి చేస్తారు. నూనె ఆరకిలో ఇస్తారు. కందిపప్పు కిలో 1 కి రు. 2.25 పై. పెసరపప్పు రు. 3.05, శనగపప్పు రు. 2.25, మినపపప్పు రు. 2.70, శనగనూనె రు. 8.35 పై.లకు అమ్మబడుతాయి. (స్వ. వి.)

బ్యాంకులోని డబ్బు పెట్టె మాయం కావడంలో మర్మం?

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఢిల్లీ బ్రాంచిలో డబ్బు పెట్టె అదృశ్యం కావడం వెనుక పెద్ద కుట్ర ఏదో వున్నదని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు అన్నారు.

1 లక్ష 20 వేల రూపాయలతో ఈ డబ్బు పెట్టె మాయమైంది.

ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అనీ, దీని వెనుక ఎక్కడో ఏదో మర్మం వున్నదని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ అంగీకరించారు. అయితే ఈ విషయాన్ని దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులకే విడిచి పెట్టాలని భావిస్తున్నామన్నారు.

ఈ సంఘటనపై శ్రీ కృష్ణకాంత్, శ్రీ ఏ. జి. కులకర్ణి (ఇద్దరూ కాంగ్రెస్), శ్రీ ఎన్. జి. వర్దేశాయ్, శ్రీ భూపేష్‌గుప్తా (ఇద్దరూ సి. పి. ఐ.) సభలో సావధాన తీర్మానాన్ని తీసుకువచ్చారు.

ఈ సంఘటన జరిగిన ప్రెస్‌ఏరియా బ్రాంచి వారిని కాషియర్‌ను, గార్డును వెంటనే సస్పెండు చేసి వుండకూడదా అని ప్రభుత్వం అడుగుతుందని కూడా ఆయన మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆర్థికమంత్రి ప్రకటనను బట్టి, సంఘటన వివరాలిచ్చి :

చీఫ్ క్యాషియరు కాష్ డిపార్టుమెంటులోని తన గదిలో డబ్బు పెట్టెని వుంచి, అక్కడి డెస్కు రిజిస్టరులో సంతకం పెట్టడానికి హాల్లోకి వెళ్లినట్టు చెప్పారు. అయిదారు నిముషాల తరువాత ఆయన తమ గదికి తిరిగి వచ్చేసరికి డబ్బు పెట్టె అదృశ్యమైపోవడన్నారు.

డ. భాయ్ మహావీర్‌కు సమాధానం ఇస్తూ ఎక్కడ మర్మం వున్నదని తెలుస్తూనే వున్నదని, సాధారణంగా ఎవరైనా పని ప్రారంభించే ముందే అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేస్తారని ఆర్థికమంత్రి అన్నారు.

అదేరోజున మరో 2,500 రూపాయలు కూడా పోయినట్లు బ్యాంకువారు తెలిపారని ఆయన చెప్పారు.

అదేరోజు సాయంత్రం 3 గంటలకు చీఫ్ కాషియరు మరో రు. 2,500 కూడా పోయినట్లు ఫిర్యాదు చేశాడని బ్యాంకు తెలిపింది. 2వ తేదీ సాయంత్రం సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ తెరుస్తూ ఒకవ్యక్తి కట్టిన ఆ మొత్తాన్ని చీఫ్ కషియరు తీసుకున్నారు. దానిని కూడా ఆ డబ్బు పెట్టెలోనే పెట్టామని ఆయన చెప్పారుట.

పోలీసు దర్యాప్తు కొనసాగుతోందని శ్రీ చవాన్ తెలిపారు.

క్రొత్త రైలు మార్గాలు: రాష్ట్ర ప్రయాణీకుల సంఘ సూచనలు

హైదరాబాదు, ఆగస్టు 6: కాకినాడ—సీతాపురం, రేపల్లె—మచిలీపట్టణం, ఏలూరు—గుడివాడ, తాడేపల్లిగూడెం—కొత్తగూడెం రైలుమార్గాల నిర్మాణానికి అధికప్రాధాన్యం ఇచ్చి తద్వారా కాకినాడ, మచిలీపట్టణం రేపూరుకు రవాణా సౌకర్యం కలిగించాలని నిన్న నిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయాణీకుల సంఘం ఒక తీర్మానంలో రైల్వేఅధికారులకు విజ్ఞప్తి చేసింది.

కాకినాడ—వాల్తేరు, మచిలీపట్టణం—హైదరాబాదు, వాల్తేరు—న్యూఢిల్లీ, విజయవాడ—బొంబాయి మధ్య నరాసరి రైళ్ల నడపాలని కూడా విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు. ఈ సమావేశానికి శ్రీ బసవరాజు (రాజమండ్రి) అధ్యక్షత వహించారు.

తెలంగాణా—ఆంధ్ర జిల్లాల ప్రధాన పట్టణాలకు బస్సులను నడపవ వలసిందిగా రోడ్డు రవాణా సంస్థను అభ్యర్థిస్తూ తీర్మానించారు. ప్రధానంగా మచిలీపట్టణం నుంచి ఖమ్మం, వరంగల్లు, నల్లగొండలకు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.

స్లీపరు బస్సులు ప్రవేశపెట్టాలని విశ్రాంతి గదులు నిర్మించాలని, ప్రధాన పట్టణాలలో ఎక్కువగా బస్సు షెల్టరు నిర్మించాలని దూరప్రాంతాలకు నడిచే అన్ని బస్సు మార్గాలలోను బాలలకోసం సగం విక్రయం జరిగే టిక్కెట్లు చేయాలని కోరుతూ తీర్మానించారు.

విజయవాడ బస్సు స్టాండును వస్తు తరలిస్తున్న చోటునుంచి తరలించే ప్రతిపాదన విరమించాలని ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణ చార్జీలు తగ్గించాలని మరో తీర్మానం ఆమోదించారు.

తిరుపతి—తిరుమల మధ్య విద్యుత్ రైలు మార్గం నిర్మించాలని అభ్యర్థించారు.

సంఘం ప్రథమ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణజీ నివేదిక సమర్పిస్తూ ప్రయాణీకులకు సౌకర్యాలు సమకూరుచేయడంలో రైల్వే అధికారులు ప్రజా సహకారం తీసుకోవడం లేదని ఆరోపించారు.

అధ్యక్షులు శ్రీ బసవరాజు మాట్లాడుతూ బస్సు మార్గాల జాతీయీకరణ వలన ఆశించిన ఫలితాలు చేకూరడం లేదని అన్నారు.

శ్రీ టి రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఎక్కువరైలు మార్గాలు నిర్మించ వలసిన అవసరమున్నదని నివేదించారు. శ్రీ బి. రామచంద్రరావు మాట్లాడుతూ హరిజన, వెనుకబడిన వర్గాల వారికి రైలు, బస్సు ప్రయాణాలలో సగం చార్జీలు వసూలు చేయాలని సూచించారు. దక్షిణ మధ్యరైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ కె. ఎస్. ఆచార్యులు మాట్లాడుతూ సంఘం చేసిన సిఫార్సులలో తన అధీనంలో వున్నవాటిని పరిశీలించ గలమని హామీ యిచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ వి. పి. సోమయాజులు ప్రధాన పౌర సంబంధాల అధికారి శ్రీ సి. ఎస్. ఇరిస్టియన్ హాజరయారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 6: బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళకు ధరలు ఈ విధంగా వున్నాయి:—

బంగారము	
నమూనా	310—00
స్టాండర్డ్	370—00
వెండి	
రెడి	685—00
మార్చు	
సెషనల్ కోట్స్	
మొదటి 100—	40—78
120—	34—18
150—	29—35
సెంచరీకోట్స్:	
మొదటి 100—	40—25
120—	33—90
150—	28 60
ఆముదాలు	
నమ్రదాసు	137—00
రోల్డు	130—00
ఆముదం	
మొదటిపట్టు	69—30
కమర్షియల్	64—50
పంచదార ధరలు	
సి	
డి	360—00
కిరాణా	
మెంథాల్	274—00
పొడరము	8300—00
కర్పూరం	42—00
లవంగాలు	1100—00
కొబ్బరిమామిడి	87—00

అనంతపురం జిల్లాలో కరువు నివారణకు ఆర్థిక సహాయం

రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాపరిషత్ విజ్ఞప్తి

అనంతపురం, ఆగస్టు 6: ఇటీవల నక్కడ జరిగిన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం క్షామ నివారణ పథకాలకు మరింత ధనాన్ని జిల్లాకు కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

"జిల్లాలో ఎక్కడా వర్షాలు పడనందున, ముంగారి పంట నాట్లు నోయలేదు. అందువలన ఆగస్టు తరువాత గూడా క్షామనివారణ కార్యక్రమాలు కొనసాగించవలసి వున్నది. గ్రామాల మంచినీటి కొరత నివారించవలసి వున్నది.

వ్యవసాయానికి వినియోగించే బావులను లోతు చేయటానికి బుణాలు మంజూరు చేయాలి.

కరెంటు యూనిట్ రేటును 12 పైసల నుండి 16 పైసలకు పెంచవలదని, కనీస గ్యారంటీ మొత్తాన్ని వ్యవసాయ అవసరాలకు హెచ్. పి. కి రూ. 50 గానే వుంచాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్సంఘాలని కోరాలి. జిల్లాలోని ప్రతిగ్రామ పంచాయితీలోనూ చౌకదుకాణాలను తెరచి సక్రమంగా ఆహారధాన్యాలు సప్లయి జరిగేట్లు చూడాలి" అని వారు తీర్మానంలో కోరారు.

దాదాపు 5 గంటల సేపు సాగిన సభ్యుల చర్చకు సమాధానమిస్తూ కలెక్టరు శ్రీ బాలకృష్ణన్ ఆహార ధాన్యాల బ్లాక్‌మార్కెటుకు, దొంగరవాణాకు పూనుకొన్నవారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని చెప్పారు. దొంగ రవాణా చేసే లారీల లైసెన్సులు రద్దుచేయబడుతాయని గూడా ఆయన చెప్పారు. కరువు పరిస్థితులు ఉన్నంతకాలం క్షామనివారణ కార్యక్రమాలు కొనసాగుతాయని, రాష్ట్ర ప్రభుత్వాన్నుండి, రాయలసీమ అభివృద్ధి మండలినుండి, జాతీయ బ్యాంకులనుండి సహాయం పొందటానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ రామకృష్ణయ్య మాట్లాడుతూ దొంగరేషనుకార్డుల ఏరివేతకు, దొంగరవాణా అరికట్టటానికి తమ సిబ్బంది సకల చర్యలు తీసుకొనగలదని చెప్పారు. బియ్యం, రాగి, జొన్న, ధాన్యాలు ఎక్కువగా అందేట్లు చూస్తానని, సప్లయి చేసిన ధాన్యం ఎంతో దండోరా ద్వారా ప్రజలకు తెలియజేస్తామని గూడా ఆయన చెప్పారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. నర్సిరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ చిదంబర రెడ్డి, శ్రీయుతులు బి. వోబయ్య, డి. మార్కండేయరెడ్డి యం. ఎల్. సి., శాసనసభ్యులు సర్వశ్రీ బి. బసప్ప, ఎ. వెంకటరెడ్డి, యస్. నారాయణరెడ్డి, ఎల్లప్ప, శ్రీమతిలక్ష్మీదేవి, సమితి అధ్యక్షులు చర్చలలోపాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు గూడా సమావేశానికి హాజరైనారు. (స్వ. వి.)

బీహార్ ఆహారమంత్రి ఇంటిపై ఘెరావో

పాట్నా, ఆగస్టు 6 : అనేక వందల మంది సి. పి. ఐ. కార్యకర్తలు, నేడు బీహార్ ఆహార, సప్లయి శాఖ మంత్రి శ్రీ ముంగేరీలాల్ నివాసం వద్ద ఘెరావో జరిపి, ఆహారధాన్యాల అక్రమ నిలవలను వెలికి తీసుకురావాలనీ, వాటిని చౌకధరలకు అమ్మించాలనీ నినాదాలు చేశారు.



పార్లమెంటులో ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : పార్లమెంటులో నేడు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులిచ్చిన సమాధానాలు ఈ క్రింది విధంగా వున్నాయి :—

గర్భస్రావాలు

1972 ఏప్రిల్‌లో గర్భస్రావాలు క్రమబద్ధం చేస్తూ చట్టం చేసినప్పటి నుండి 1973మే మధ్యకాలంవరకు 29,810 గర్భస్రావాలు జరిగాయి. 5126 గర్భస్రావాలతో తమిళనాడు రెండవ స్థానాన్ని అక్రమించింది. ప్రథమస్థానం మహారాష్ట్రకు దక్కింది. ఆరోగ్యశాఖ ఉపమంత్రి ఈ సమాచారాన్ని లోక్‌సభకు తెలియజేశారు.

గ్రామీణ ఉద్యోగకల్పన

శీఘ్ర గ్రామీణ ఉద్యోగ కల్పన కార్యక్రమం క్రింద 1972—73 లో రు. 5301.05 లక్షలు ఖర్చు చేయడం జరిగిందనీ, 1311.52 లక్షల పని రోజులు ఇందువల్ల, కృషి జరిగిందని వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు లోక్ సభకు వ్రాతపూర్వక సమాధానంలో తెలియచేశారు.

పిరిపేర్లు: శాకమూరి బసప్రసాద్ ఉరఫ్ సత్యం, యం. లక్ష్మయ్య, షేక్‌బాదర్ ఉరఫ్ మధు.

రెండు యస్. బి. యం. యల్. తపాకులు, కొంత సాహిత్యం, ఒక కెమెరా, ఒక ట్రాన్సిస్టర్ రేడియోలను వారిదగ్గరనుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ముగ్గురూ. విజయకుమార్ ఉరఫ్ భాస్కర్ అనే నక్సలైట్ నాయకుని దళంలో వి వారని తెలుస్తున్నది. తురక లింగన్న పేటలో ఇటీవల జరిగిన పోయిద దోపిడికి వీరే కారణమనిగూడా తెలుస్తున్నది.

ఈ ముగ్గురు జుడీషియల్ కస్టడీలో వుంచబడ్డారు.

కంపెనీలపై పెద్ద పారిశ్రామిక సంస్థల ఆధ్వర్యం

జాతీయ ప్రాధాన్యం గల కంపెనీలను పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థల ఆధ్వర్యం నుండి తప్పించే విషయాన్ని పరిశీలించేందుకు ఏర్పాటైన ఆంతరంగిక అధికార బృందం తన నివేదికను సమర్పించిందని, అది ఇప్పుడు పరిశీలనలో ఉందని కంపెనీ వ్యవహారాలమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే న

మహారాష్ట్ర శాసన సభలో కరపత్రాలు

అయిదుగురికి జెయిలుశిక్ష

బొంబాయి, ఆగస్టు 7: మహారాష్ట్ర శాసనసభ ప్రేక్షకుల గ్యాలరీనుంచి కరపత్రాలు విసరివేసి విచారాలు చేసినందుకు శాసనసభ విన్న అయిదుగురికి ఆగస్టు 12 వరకు 7 రోజుల జైలుశిక్ష విధించింది.

అలాంటి చర్యవల్ల, ఆ వ్యక్తులు సభవట్ల ఆదుర్యాది చూపారని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. ఎం. తిడ్కే ప్రతిపాదించిన తీర్మానం పేర్కొన్నది.

ఆ అయిదుగు వ్యక్తులు: దత్తా జి. పంధారే, కిసోర్ ఎం. ముల్లేనార్, బాయూ సాహెబ్ కె. కాళే, పాండురంగ్ కె. ధోరట్, లకా ఎం. ఇంఘాడే.

వేంకటేశ్వరా పరీక్షలు: ఒక గమనిక

వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పార్టు I భాషా పరీక్షలు ఈ నెల 10 వ తేదీనుండి జరుగుతాయని ఈ నెల 3—వ తేదీ ఆంధ్ర పత్రికలో పొరపాటున ప్రచురితమైంది. ఆ పరీక్షలు ఆగస్టు 14 వ తేదీనుండి జరుగుతాయని గమనించవలెను. —సం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంకేతిక విద్యాశాల

ఆంధ్రప్రాంతములోని ప్రభుత్వ సంగీత కళాశాలల యందు ప్రవేశము

నోటిఫికేషన్

1973—74 సంవత్సరము నందు (1) ఎం. ఆర్. గవర్నమెంటు కాలేజి ఆఫ్ మ్యూజిక్, విజయనగరం మరియు (2) గవర్నమెంటు కాలేజి ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్, విజయవాడయందు క్రింద కనబరచిన కోర్సులలో ప్రవేశము పొందుటకు అర్హతలుగల అభ్యర్థులనుండి నిర్ణీతఫారములో తరభాస్తులు ఆయా కాలేజీలకు చెందిన ప్రిన్సిపాల్సుకు తేది 25.8.73 నాడుగాని లేక అంతకుముందుగాని చేరునట్లు పంప కోరబడుచున్నది. దరఖాస్తు ఫారములకొరకు 75 పైసల విలువగల పోస్టేజి స్టాంపులు అంటించిన స్వంత అడ్రసుగల కవరు జత పరచిన అభ్యర్థన ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు పంపి, పొందవచ్చును.

2. పై రెండు సంస్థల యందు బోధింపబడు కోర్సులు:

(ఎ) ఆంధ్ర యూనివర్సిటినుండి డిప్లొమా పొందుటకు వీలుగా (కర్ణాటక గాత్ర సంగీతము, వయోలిన్ మరియు వీణా) 2 యేండ్ల డిప్లొమా కోర్సు.

(బి) కర్ణాటక గాత్రము, వీణ, వయోలిన్—4 యేండ్ల సర్టిఫికేటు కోర్సులు.

(సి) స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్ వారిచే నడుపబడు సర్టిఫికేటు పరీక్షకు వీలుగా మృదంగం మరియు భరతనాట్యమునందు 4 యేండ్ల కోర్సులు.

(డి) హిందూస్తాని గాత్ర సంగీతము 3 యేండ్ల సర్టిఫికేటు కోర్సు. గవర్నమెంటు కాలేజి ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్సు, విజయవాడ వద్ద మాత్రమే బోధింపబడును.

(ఇ) (1) భరతనాట్యం, (2) మృదంగం, (3) పైగా అయింటం (సి) ద్వారా బోధింపబడు హిందూస్తానీ గాత్ర కోర్సులందు 2 యేండ్ల డిప్లొమాకోర్సు (విశారద) గవర్నమెంటు కాలేజి ఆఫ్ మ్యూజిక్ & డాన్సు, విజయవాడయందు మాత్రమే బోధింపబడును.

3. ప్రవేశార్హతలు మరియు కోర్సుయొక్క యితర వివరములు:

(ఎ) రెండుయేండ్ల డిప్లొమా కోర్సులు:

వయస్సు: తేది 1—7—1973 నాటికి 13 యేండ్లకు పైబడి యుండవలెను.

విద్య: లోగడ 8 వ తరగతి లేక క్రొత్త 7 వ తరగతి పరీక్ష యుంద. ఉత్తీర్ణులై యుండవలెను. కనీసం రెండుయేండ్లు యీ విద్య నభ్యసించిన వారికి ప్రాధాన్యత యివ్వబడును.

(బి) హిందూస్తాని గాత్ర సంగీతం 3 ఏండ్ల సర్టిఫికేటు కోర్సు:

వయస్సు: తేది 1—7—73 నాటికి 12 సంవత్సరములు పూర్తిచేసి యుండవలెను.

విద్య: ప్రత్యేక విద్యార్హతలు కోరబడదు. అయితే ప్రవేశముకోరు విద్యార్థులు పరీక్షకు నిర్ణయించిన ప్రాంతీయ భాషలలో ఒకటి చదవను, వ్రాయను తెలిసియుండవలెను. హిందూస్తానిగాత్రం బోధన పొందుటకు హిందూస్తాని భాషయందు పరిజ్ఞానము ముఖ్యావసరము.

(సి) వాలుగుయేండ్ల సర్టిఫికేటు కోర్సులు:

వయస్సు: 10 యేండ్లకు పైబడి యుండవలెను.

విద్య: సులభముగా తెలుగు చదవను వ్రాయను తెలిసియుండవలెను.

4. యితర విధములుగా అర్హతలు గలిగి యున్నయెడల, గ్రుడ్డి విద్యార్థులు కూడా తమకు తగిన కోర్సునందు ప్రవేశము పొందుటకు అర్హులు.

5. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు భారి స్వంత ఖర్చులతోనే ఆయా సంస్థల ప్రిన్సిపాల్స్ ఎదుట హాజరు కావలెను. చేర్పు కొనబడు విద్యార్థులు స్వయముగా ఆహార, నివాస వసతులు ఏర్పరచుకొనవలెను.

6. ఇతర వివరములకు ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు వ్రాసి తెలుసుకొనవచ్చును. భర్తీచేసిన దరఖాస్తు ఫారములు ఆయా ప్రిన్సిపాల్స్‌వారికి తేది 25—8—73 నాటికి లేక అంతకుముందుగా చేరునట్లు దాఖలు చేయవలెను.

హైదరాబాద్. | డైరక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

శ్రీ దేవానందరావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, ఆగస్టు 7: మాజీమంత్రి డాక్టర్ పి.హెచ్.దేవానందరావు మొన్నన్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రంలో పరిస్థితిని గురించి తాను కేంద్రనాయకులకు వివరించగలనని ఆయన ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లేముందు చెప్పారు.

ఇప్పుడు రాష్ట్రంలో పూర్తిగా ప్రశాంత పరిస్థితి పునరుద్ధరింపబడిందని, ప్రజా ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ ఏర్పాటు చేయవచ్చునని శ్రీ రావు అభిప్రాయపడ్డారు. అయితే రాష్ట్ర, కేంద్ర నాయకత్వం ఈ వ్యవహారం పరిశీలిస్తుందని, ప్రజాప్రభుత్వం పునరుద్ధరణకు శాయశక్తులా కృషి చేస్తుందని తనకు తెలుసునని ఆయన అన్నారు.

రాష్ట్ర సమస్యకు పరిష్కార ప్రతిపాదనను దేనినీ తాను తనతో తీసుకువెళ్లడం లేదని, కాని సమస్య పరిష్కారంలో రాష్ట్రంలోని అల్ప సంఖ్యాకవర్గాలు బలహీన వర్గాలమద్దతు, విదేయతను కేంద్ర నాయకత్వానికి తెలుపడానికి మాత్రమే తాను వెడుతున్నానని ఆయన అన్నారు.

తాను ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని శ్రీ జగీ వన్‌రామ్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శర్మ ప్రభృతులను కలుసుకొనగలనని ఆయన అన్నారు.

శ్రీ దేవానందరావు ఆగస్టు 9న హైదరాబాద్ తిరిగివస్తారు.

ఆహార పరిస్థితి క్లిష్టం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణం

బెంగుళూరు, ఆగస్టు 7: కృత్రిమంగా ఆహార కిష్ట స్థితిని సృష్టించి, ధరల పెరుగుదలకు తోడ్పడినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మైసూర్ ప్రదేశ్ సంస్థా కాంగ్రెస్ కార్యవర్గం నిందించింది. యుద్ధ ఫక్కీలో అమలు జరిపేందుకు వీలుగా నిష్పక్షపాతమైన సమగ్రమైన ఆయన వ్యవసాయ పథకాన్ని తయారుచేయమని కోరింది.

రాష్ట్రపార్టీ అధ్యక్షులు శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్ననిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆహారం కొరత, పంటిటి యంత్రాంగం సరిగా లేకపోవడంతోపాటు, గత మూడేళ్లుగా అనుసరింపబడుతున్న లోటుదారి ద్రవ్యవిధానం, ఉత్పత్తిదాయకంగాని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులు ధరల పెరుగుదలకు కారణమైనాయని కార్యవర్గం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

రైతును అధికోత్పత్తికి ప్రోత్సహించేందుకుగాను వ్యవసాయోత్పత్తులను లాభదాయకమైన ధరలు లభించేట్లు చూడవలసిందిగా ఆ తీర్మానం ప్రభుత్వాన్ని కోరింది.

ఆగస్టు 15 నుంచి వేరుశనగ నూనె కిలో రు. 7.50 చొప్పున, ప్రత్తివిత్తనాల నూనె కిలో రు. 6.50 చొప్పున చౌకధర దుకాణాల ద్వారా అమ్మించేందుకు వంట నూనెల ధరలు నిర్ణయించేందుకు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన సంఘం నిన్న బొంబాయిలో నిశ్చయించింది.

బొంబాయిలో వంటనూనెలు లభించక పోవడం వల్ల ఏర్పడిన క్లిష్ట స్థితిని తొలగించే ఉద్దేశంతో వ్యాపారవర్గాలవారిని 200టన్నుల వేరుశనగనూనెను విడుదల చేయమని ఈ సంఘం కోరింది. వర్తకులు తమవద్ద ఉన్న నిల్వలలో 50 శాతం విడుదల చేయాలన్నది. దీనిని మార్కెట్లో కిలో రు. 8.50కి అమ్ముతారు. టోకు వ్యాపారస్తులు అందుకు అంగీకరించారు.

వనస్పతి సప్లై చేసేవారు కూడా ఈ వారాంతానికి తమ వద్దనున్న నిల్వలలో 50 శాతం విడుదల చేయడానికి ఆమోదించారు. ప్రభుత్వ కంపిణీ యంత్రాంగం ద్వారా ఈ సరుకును వాడకందారులకు అందించే ఏర్పాట్లు చేయమని ప్రభుత్వాన్ని వారు కోరారు.

రొట్టె, పాలు 10 శాతం ధర తగ్గించి అమ్మాలని వాటి ధరల నిర్ణయానికి ఏర్పాటైన మరో సంఘం నిశ్చయించింది. కిలో బరువుగల రొట్టె రు. 1.73కు అమ్మాలని వారు నిర్ణయించారు. అనగా చిల్లర ధర 19 పైసలు తగ్గిందన్నమాట ప్రభుత్వం సరఫరా చేసే పాలునాక, 1ఇతరత్రా పాలు కిలో రు. 2.80కి అమ్మాలని కూడా నిర్ణయించారు. పాల ఉత్పత్తిదారుకు గిట్టేలా వు ధర రు. 2.60 గా నిర్ణయింపబడింది.

బిస్కట్లుతయారుచేసేవారు ప్యాకెట్లపై మరదులకు మళ్లేవి తేదీ, ధర ముద్రించాలని ఈ సంఘం తీర్మానించింది. వాటి ధరలు వ్యాయంగానే ఉన్నాయని, మార్చవలసిన పని లేదని ఈ సంఘం అభిప్రాయపడింది.

ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో నెలకు 2000 టన్నుల ప్రత్తిగింజల నూనె బొంబాయి రేషనింగ్ ప్రాంతంలో చౌకధర దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో 500 టన్నులు ప్రభుత్వం సరఫరా చేస్తుంది.

వనస్పతి వ్యాపారుల సూచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, వనస్పతి ధరలు తగ్గించమని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం, సిఫార్సు చేసిందని ఒక అధికార ప్రతినిధి తెలియచేశారు.

నిత్యావసర వస్తువులు, హోటళ్లలో తినుబండారాల ధరల తగ్గింపుకు మహారాష్ట్ర మఖ్య మంత్రి శ్రీ వి.పి.నాయక్ తీసుకున్న చర్యలను ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీఅజా యూసఫ్ మెచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అదేవిధంగా చర్యలు తీసుకోగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వ్యాపార వర్గాల, రాజకీయవేత్తల అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి 10నుంచి 20 శాతం దాకా ధరల తగ్గింపుకు కృషిచేయవలసిందిగా గవర్నరు సలహాదారులు శ్రీ వి.కె. రావు, శ్రీ హెచ్.సి.సరీన్‌లను ఆయన ఒక ప్రకటనలో కోరారు.

విజయవాడలో బ్రాడ్‌గేజ్ వాగన్ కార్ఖానా: కుదేషి

న్యూఢిల్లీ, ఆగస్టు 7: దక్షిణ మధ్య రైల్వేలో బ్రాడ్‌గేజ్ వాగన్ల మరమ్మతు ఖార్కానా విజయవాడలో నెలకొల్పబడుతుందని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ కురేపి రాజ్యసభలో శ్రీ బి, పాపిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. వివిధ అంశాలను కుణ్ణంగా పరిశీలించిన. పిమ్మట ఈ కార్ఖానాకు విజయవాడను ఎంచుకోవడం జరిగింది. కార్ఖానా నిర్మాణానికి రు 18.5 కోట్లు ఖర్చవుతుంది.

ఈ వర్షాకాలంలో వర్షాలువల్ల ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో కాలమానపరిస్థితులు మెరుగయ్యాయని ఆహార వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ షిండే లోక్‌సభలో ప్రకటించారు: క్షామ నివారణ ఖర్చు నిమిత్తం కేంద్రం ఇంతవరకు రు. 65.5 కోట్ల ఆర్థిక సహాయాన్ని ఇచ్చిందని, రాష్ట్రానికి కేంద్రం లక్ష్య ఇరవై రెండువేల టన్నులఆహార ధాన్యాలను సప్లయ్‌చేసిందని ఆయనతెల్పారు.

ప్రతికూల పక్షాల కూటమి ఏర్పాటుకు బహుశావకాశం

బియ్యం దొంగరవాణా చేసిన పోలీసుల సస్పెన్షన్

ట్రివేండ్రం, ఆగస్టు 7: తమిళనాడు కేరళ రాష్ట్రాల మధ్య బియ్యాన్ని దొంగతనంగా రవాణా చేయడానికి ప్రయత్నించిన కేరళపోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్‌ను సస్పెన్షన్‌లో పెట్టినట్లు పోలీసు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

వీరిపై గట్టిచర్య తీసుకొనడం జరుగుతుందని, కేరళ పోలీసు శాఖ హామీ ఇచ్చిన మీదట, తమిళనాడు పోలీసు ఆ వ్యామని, వీరిని విడుదల చేసిందని పోలీసులు దొంగ రవాణా చెయ్యడం చాలా తీవ్రమైన విషయమని, దీనిపై గట్టిచర్య తీసుకోవాలని, ఆ అధికారి అన్నారు.

లక్నో, ఆగస్టు 7: ఆచార్య కృపలానీ ఆరంభించిన సమైక్య ప్రతిపక్ష నిర్మాణయత్నం సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా కృషితో నిన్న మరింతా ముందుకు వెళ్ళి కొత్తరూపం ధరించింది. శ్రీ మెహతా బి.కె.డి. అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్‌తోను, ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ రాజనారాయణ్‌తోను నిన్న యిక్కడ జరిపిన చర్చలు బహుశా ఒక ఒప్పందానికి దారితీయవచ్చునని తెలుస్తున్నది.

నేడు సంస్థాకాంగ్రెస్ నాయకుడు శ్రీ సి.బి. గుప్త, శ్రీ చరణ్ సింగ్‌తో వివిధరంగా జరిపే చర్చలలో ఆ ఒప్పందం స్వరూపస్వభావాలు తేలగలవని శ్రీ మెహతా సూచించారు.

శ్రీ చరణ్ సింగ్‌తో శ్రీ మెహతా మాట్లాడినప్పుడు సంస్థాకాంగ్రెస్ అధ్యక్షుని వెంట ఒరిస్సా ప్రగతిదళం నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ కూడా వున్నారు.

ప్రతిపక్షాలు విలీనం కావాలని ఈ సంవత్సరారంభంలో చెప్పిన ముస్లిం మజిలీస్ అధ్యక్షుడు శ్రీ ఫరీదీతో కూడా శ్రీ మెహతా మంతనాలు జరుపనున్నారు.

అయితే విలీన ప్రతిపాదన ఏదీలేదని శ్రీ మెహతా విలేఖరులు గోష్ఠిలో పేర్కొన్నారు. "ప్రతిపక్షాలన్నీ కలుస్తున్నాయి, అంతే" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్య రక్షణకు, పాలక కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయాన్ని ప్రజలకు చూపేందుకు వివిధ ప్రజాస్వామిక పక్షాలు దగ్గరకు చేర్చబడుతున్నాయన్నారు.

ఆర్థిక ఆహార రంగాలలో ఇరుగట తీవ్ర సంక్షోభం చెర్చడి వుండగా పార్టీంమధ్య కంచెలకు అర్థంలేదని ఆయన వ్యాఖ్యానించారు కూడా.

పారిశ్రామిక వివాదాల చట్టం వర్తింపునకు ఆరోగ్య సిబ్బంది విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 7: పారిశ్రామిక వివాదాల చట్టం తమకు కూడా వర్తింపచేయాలని రాష్ట్ర, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డికి విజ్ఞప్తి చేసింది.

ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్ శ్రీ రెడ్డికి ఈ విషయంపై ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ 1973 జూన్‌లో వైద్య, ఆరోగ్య ఉద్యోగ సంఘాల వినతులను పరిశీలించాలని ఆదేశించిన ఈ సర్వేనుల డైరెక్టరు ఈ విషయం పట్టించుకోవలేదని విజ్ఞప్తి పత్రంలో తెలుపబడింది.

ప్రస్తుత పారిశ్రామిక వివాదాల చట్టం తగిన విధంగా సవరించి ఈ చట్టం ప్రయోజనాలు తాముగూడా పొందేట్లు చేయవలసిందిగా వారు శ్రీ రఘునాథరెడ్డిని కోరారు.

ఢిల్లీలో 100 రూపాయలనోట్లు మార్చుకోడానికి పరుగులు!

న్యూఢిల్లీ, ఆగస్టు 7: నగరంలో వున్న బ్యాంకుండి చిన్న నోట్లకు గిరాకీ పెరిగిపోయింది. వంద రూపాయల నోట్లు దాచుకున్నవారంతా వాటిని మార్చుకుని, చిన్న నోట్లు సంపాదించుకోడానికి పరుగులు తీస్తున్నారు.

జాతీయం చేయబడిన బ్యాంకు అధికారి ఒకరు ఈ వార్తను ధృవపరచారు. గత కొన్ని రోజులుగా ఎన్నడూ కనీ వినీ ఎరగనంతగా చిన్న నోట్లకు గిరాకీ ఏర్పడిందని, వంద రూపాయల నోట్లని మార్చుకోవడానికి జనం విపరీతంగా వస్తున్నారని ఆయన చెప్పారు.

ఈ హఠాత్తుడి బహుశా వంద రూపాయల నోటు చలామణి నుంచి రద్దు చేయబడుతుందనే భయంవల్ల, బయలుదేరి వుంటుందని భావించబడుతోంది. గుప్తధనం నిలవలు వున్న వారంతా బంగారం కొనుక్కుంటున్నారన్న వార్తలు కూడా దీనికి కొంతవరకు కారణం అయివుండవచ్చు. ఇవాళ బంగారం ధర ఢిల్లీలో తులం రు. 443.25 పైసలు, కాము రు. 300 వున్నట్లు తెలుస్తోంది.

రిజర్వు బ్యాంకువారు కొత్త వంద రూపాయల నోట్లను విడుదల చెయ్యకపోవడం, కనీసం తమ సిబ్బందికి కూడా కొత్త వంద రూపాయలనోట్లు ఇవ్వకపోవడం ఈ పరిస్థితికి కొంత కారణం అయివుండవచ్చు. దీనివల్ల చలామణి రద్దు జరిగితీరుతుందనే భయం గుప్తధనం వున్నవారికి కలిగివుండవచ్చు.

అనధికారంగా జరుగుతున్న నోట్ల మార్పిడిలో బొంబాయిలో 100 రూపాయల నోటుకి మారకం నిన్న 85 రూపాయలే పలికిందని ఒక బ్యాంకు అధికారి చెప్పారు. రాజధానిలో ఈ మారకం రేటు శనివారంనాడు 96 రూపాయలుగా వున్నది. సోమవారం సాయంత్రానికి 90 రూపాయలకు పడిపోయిందని ఒక వ్యాపారి చెప్పారు.

మాజీ సైనికులకు దరఖాస్తు రుసుం మినహాయింపు

హైదరాబాద్, ఆగస్టు 7: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరిధిలో వివిధ పదవులకు ఎంపిక నిమిత్తం పంపే దరఖాస్తులకు వసూలు చేసే రుసుముల నుండి మాజీ సైనికులను మినహాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుత్రర్వు జారీ చేసిందని ఆంధ్రప్రదేశ్ సైనికుల, నావికుల, సైనికులబోర్డు కార్యదర్శి తెలియజేశారు.

లోకోసిబ్బందికిఇచ్చినహామీల అమలు: రైల్వేమంత్రివాగ్దానం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: నిన్న లోక్‌సభలో లోకో సమ్మె పరిస్థితిపై మూడు గంటల సేపు చర్చ జరిగింది. ఈ చర్చకు సమాధానమిస్తూ శ్రీ మిశ్రా సమ్మె చేస్తున్న లోకో కార్మికులందరూ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తిరిగి పనిలో చేరాలని విజ్ఞప్తి చేశారు. 1973 మే నెలలో జరిగిన సమ్మె సందర్భంగా తాము యిచ్చిన హామీ లన్నిటినీ అమలు పరచగలమని ఆయన అన్నారు. లోకో సమ్మె చట్ట విరుద్ధమని ఆయన వివరించారు. కనీసం ఆరు నెలలపాటు సమ్మె చేయబోమని గత మే లో హామీ యిచ్చిన లోకో సిబ్బంది తన మాట నిలుపుకోలేకపోయిందని శ్రీ మిశ్రా వ్యాఖ్యానించారు. లోకో సిబ్బందికి న్యాయం సమకూర్చటం తమ లక్ష్యమని వారి కోర్కెలను గురించి వారి ప్రతినిధులతో చర్చించటానికి తాము సిద్ధంగా వున్నామని శ్రీ మిశ్రా అన్నారు.

లోకో సమ్మెవల్ల రైళ్ళు రాక పోకలు ఎన్నో యిబ్బందులు ఎదుర్కొన్నా, దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికుల రైళ్ళలో 95 శాతం బళ్ళు నడుస్తున్నాయని శ్రీ మిశ్రా అన్నారు. మొత్తంమీద స్టీమింజర్ బళ్ళలో 75 శాతం, రూపు రైళ్ళలో 65 శాతం నడుస్తూనే వున్నాయని ఆయన అన్నారు.

[illegible] సమ్మె వెంటనే పరిష్కరించబడాలని కోరారు. రైల్వే ఉద్యోగుల జాతీయ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ వస్తుత సమ్మెవల్ల కార్మికోద్యమానికేకాక దేశానికి కూడ కీడు జరుగుతున్నదని అన్నారు.

తరగతివారీ లేక ప్రాంతాలవారీ కార్మిక సంఘాలను గుర్తించాలన్న లోకో సిబ్బంది కోరిక కార్మికోద్యమాన్నే దెబ్బతీయగలదని శ్రీ శర్మ, తదితర కాంగ్రెస్ సభ్యులు అన్నారు. పూర్తిగా తమ అజమాయిషీలోవుండే కొత్త ఫెడరేషన్ కొరకు సి. పి. ఎ. చేస్తున్న కృషియే వస్తుత సమ్మె అని శ్రీ శర్మ అనగానే కమ్యూనిస్టులు అధిక్షేపణలు తెలియచేశారు.

ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని నెవ మెన్నుతూ అరెస్టయినవారిని విడుదలచేసి సమ్మెదారులతో ప్రభుత్వం చర్చలు జరుపాలని అన్నారు.

రైల్వే బోర్డువారు నిన్నటి లోకో సిబ్బంది సమ్మె పరిస్థితిపై జారీ చేసిన ప్రకటనలో మొన్న సాయంత్రంనుండీ లోకో సిబ్బంది సభ్యులు, వారి నాయకులు 400 మందికిపైగా అరెస్టు చేయబడినట్లు పేర్కొనటం జరిగింది.

రైల్వేమంత్రి రాజీకోరుతూ లోకో సమ్మె నిస్సహాయకుడు అనిల్ భారత [illegible] యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే పాల్గొంటారు. లోకో నాయకు అందరినీ విడుదలచేసి వారిని చర్చలకు ఆహ్వానించాలని రైల్వేమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కొత్త నటీనటులు కావలెను

మేము నిర్మిస్తున్న చిత్రంలో నటించగలవారు 13—8—73తేదీలోగా తమ ఫొటోలు 40 పైసలస్టాంపులతో జతచేసి పంపవలెను. పి.పి. మూవీస్, శ్రీశైలం, పోస్టు) కర్నూలుజిల్లా.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

టెండరు నెం. S. 289/OT/CRS/73—74/2.

ఉపయోగములేని లోకోమోటివ్స్, ఎంజీ వాగనులు ఎం జి/బి. జి, బ్యాంకు వాగనులు మరియు అండర్ ఫ్రేములు కొనుగోలుచేసి, తీసుకొనివోవుటకు టెండరు.

గోల్డన్‌రాక్ వర్క్సు, విరుదునగర్, మట్టావిరాం మిలిటరి సైడింగ్, ఆర్కోణం, మేలోపక్కం (ఆర్కోణం సమీపం)వద్ద మన్న పైన తెలిపిన ఉపయోగములేని లోకింగ్ స్టాకు కొనుగోలుచేసి తీసుకొనివోవుటకు వీలువేసిన టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ రైల్వే, అయనావరం, ఏ. ఇ., మద్రాసు— 600023 వారిచే 29.8.73 తేది మ. 2 గంటలవరకు తీసుకొనబడి అదే దినం మ. 2.30 గంటలకు తెరువబడును.

నిర్ణీత టెండరు ఫారము సెట్టు ఒకటికి రు. 11/41 (సేల్సుటాక్స్ మరియు సర్‌చార్జీతో సహా) లొకముగా లేక ఎం. ఒ. ద్వారా చెల్లించి పొందవచ్చును. యితర విధములుగా చెల్లింపులు అంగీకరింపబడవు.

టెండరు ఫారములు 28—8—73 తేది సా. 3 గంటలకు తర్వాత జారీ చేయబడవు.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

pub 4/1/A/10/186

11 వ అడిషనల్ జడ్జి కోర్టులో

సిటి సివిల్ కోర్టు, హైదరాబాదు.

O. P. No. 22 of 1972

Between:-

పి. వి. లక్ష్మీపతి ... వాది

and పి. ఎల్. చంద్ర ... ప్రతివాది

హిందూ వివాహచట్టం, సెక్షన్ 10(1) (ఎ) క్రింద దాఖలు కాబడిన పై O.P.No. 22 of 1972 పిటిషను ప్రతివాది హాజరు నిమిత్తము 18—8—1973 తేదికి వాయిదా అయినదని యిందు మూలముగా నోటీసు యివ్వబడ్డదని.

(పై ఆర్డరు).

ఎన్. వెంకటరాయుడు,

వాది తరపు న్యాయవాది,

అనుసూయ నిలయం, మల్కాపేట,

హైదరాబాద్— 500036.

మరణం

మా సోదరుడు గంధమనేని శంకరయ్య నాయుడు మమ్మలను, దుఃఖసాగరమున ముంచి 31—7—1973 మంగళవారము నాడు స్వర్గస్థులైరి.

తేది 13—8—73 సోమవారం కనిగిరి గ్రామములో ఉత్తరక్రియలు జరుపబడును.

ఇట్లు, సోదరులు:

గంధమనేని వంగనునాయుడు.

గంధమనేని సుబ్బానాయుడు.

గంధమనేని శివయ్య.

గంధమనేని రామకృష్ణ.

కుమారుడు,

గంధమనేని సుభాష్‌బాబు.

లిజ్జాత్ పాపడ్

డీలర్ల గమనికకొరకు

శ్రీ మహిళా గృహ ఉద్యోగ్ లిజ్జాత్ పాపడ్ ప్రతినిధి శ్రీ జంనాదాస్ డి. గజ్రత్, యిప్పుడు ఆంధ్ర, తమిళనాడు మరియు సైమూరు రాష్ట్రములందు పర్యటిస్తున్నారు. లిజ్జాత్ డీలర్లందరు తమ పూర్తి సహకారాన్ని మరియు తమ పలహారపు వారికి యివ్వకోరబడుచున్నారు.

శ్రీ మహిళా గృహ ఉద్యోగ్
లిజ్జాత్ పాపడ్

దక్షిణ రైల్వే

రైల్వే ప్రమాదములనుగూర్చి చట్టబద్ధమైన విచారణ

తేది 3—8—1973 నాడు దక్షిణ రైల్వే మద్రాసు—తిరువళ్ళూరు బ్రాడ్‌గేజ్ సెక్షన్‌మీదనున్న మ్మూరిలింగం స్టేషన్‌వద్ద నెం. టి—13 [illegible] మద్రాసు—తిరువళ్ళూరు స్టేషనుల మధ్య 417 [illegible] తిరుపతి స్టేషనుకు గుర్తుకొన్న ప్రమాదమునుగూర్చి శ్రీ కె. ఎం. ఎస్. [illegible] అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, దక్షిణ సర్కిల్, బెంగుళూరు (సిటీ [illegible] టూరిజం అండ్ సివిల్ ఏవియేషన్, గవర్నమెంటు ఆఫ్ యిండియా) [illegible] ఆఫ్ ది డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, ఎస్. జి. ఒ. [illegible] అంతస్తు, మద్రాసు—3 వద్ద తేది 8—8—1973నాడు ఉదయం 8—30 [illegible] లకు చట్టబద్ధమైన విచారణ జరిపెదరు. ఈ ప్రమాదము విషయము తెలియజేయ్య ఎవరైనాగాని మరియు యిందుకు సంబంధించిన విషయములు తెలియజేయుటకు [illegible] విషయములో సాక్ష్యము యివ్వదలచినవారు తేది 8—8—1973 వరకే ఆఫ్ ది డివిజనల్ సూపరింటెండెంటు, ఎస్ జి ఒ అన్నెక్సీ, బిల్డింగ్ అంతస్తు, మద్రాసు—3 వారికి తెలియజేయగోరడమైనది. లేక అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, బెంగుళూరు—9 వారికి వ్రాయగోరడమైనది.

మద్రాసు.

6—8—73.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన అయిటములకు దిగువ సంతకముచేసిన వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పనిపేరు.	సామగ్రి డెలివరి చేయవలసిన స్థలం లేక పని చేయవలసిన స్థలం.	పరిమాణం	టెండర్లు తెరచు తేది
1.	రిపేర్ బేకు ఎం. ఎస్.రోలింగ్ షట్టర్లు సప్లయి చేయుట మరియు నెలగొల్పుట — సైజు30'(H) × 25'(W)	220 కెవి సబ్ స్టేషన్, ఎస్. సాగర్, (నాగార్జున సాగర్)	1 నెం.	
2.	—డిటో— సైజు25'(H) × 25'(W).	220 కె. వి. ఎస్.ఎస్.చిత్తూర్	1 నెం.	
3.	6' × 3' × 6 ఎం. ఎం. (1828 × 915 × 6ఎం. ఎం.)సైజు ఎం. ఎస్. షీట్ సప్లయిచేయుట.	టి.ఎల్.సి. స్టోర్స్ కడప	2 ఎం.టి.	10.9.73 సా. 3 గం.
4.	6' × 3' × 8 ఎం. ఎం. (1828 × 915 × 8 ఎం. ఎం. సైజు ఎం. ఎస్. షీట్ సప్లయిచేయుట.	—డిటో—	3.00ఎం.టి.	
5.	80 × 80 × 8 ఎం. ఎం. ఎం. ఎస్. అంగిల్స్ సప్లయి చేయుట.	టి.ఎల్.సి.స్టోర్సు కర్నూలు	2.5 ఎం.టి.	

ఒక్కొక్క టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు(క్రింద ఎస్. టి. తో సహా రు. 6 (రూపాయలు ఆర

కావలెను

రామకృష్ణా మాంటిస్సోరీ స్కూల్, గుడ్లవల్లేరు (P.O.) కృష్ణా జిల్లా. మంచి సామర్థ్యత, ఉత్సాహము, అభిరుచి గలిగి సకల బాధ్యతలు స్వీకరింపగల యువ గ్రాడ్యుయేట్ హెడ్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్‌గా కావలెను. కావలసిన బీతం వివరించుచూ కర్ప్రాండెంట్ గార్కి అప్లై చేయవలెను.

GUARANTEED ELECTRICAL SWITCHES ANCHOR

111 వ రోజు
నేడే చూడండి!
జీవనతరంగాలు
పేరాలనాయిడు
అక్కినేని రామారావు
NVKN Kandaswamy

విద్యుత్ కేషనల్

రేడియోమెకానిక్స్, స్టేషనరీ మార్కెట్లు, టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడును. వివరములకు 20 పై. స్టాంపు పంపుము.

S.V.T.T. College, (Recognised)
Nehru Nagar - 6th Line - Guntur-1

మీ ఒళ్లు నొప్పులు అన్నీ మటుమాయమవుతాయి ఒకే ఒక సారిడన్‌తో



ఒకే ఒక సారిడన్ వాప్పని పోగొట్టును. నిద్రదేర్చును. నవోత్సాహమును కలిగించును:

రోష్ వారి ఒక నాణ్యమైన తయారు



మిరప పండించే వ్యవసాయదారులకు ముఖ్యమైనది

మిరపకు వచ్చే ముడుత, కాయ రాలిపోవు పురుగు ఇతర అన్ని చీడలను గొప్పగా నివారిస్తుంది. లెబేసిడ్
ముడుత తెగులే ముఖ్యం అయితే తొలిక ఎక్కువ కాలం రక్షణ యిస్తుంది.

మెటాసిస్టాక్స్
మిరపకు వచ్చే అన్ని చీడలపైనా ఎక్కువ కాలం బాగా మందు పనిచెయ్యాలంటే వాడండి.

డిప్టెరెక్స్‌డస్ట్
ఎల్లప్పుడూ లెబేసిడ్, మెటాసిస్టాక్స్, డిప్టెరెక్స్‌డస్ట్ ప్యాక్‌లో గల సూచనల ప్రకారం వాడండి.

మిరప పండించే వ్యవసాయదారులు
ఎక్కువ మిరప పంట కొరకు సరియైన సమయంలో వాడుతారు.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

కాకతీయుల కాలంనాటి నృత్య సంప్రదాయాల పునరుద్ధరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 7: ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆగస్టు 2వ తేదిన స్వాతంత్ర్య రజతోత్సవాలను రవీంద్ర భారతిలో ఘనంగా జరుపుకున్నది.

జాయపసేనాపతి వ్రాసిన 'నృత్యరత్నావళి'లో వివరించబడినట్లుగా 10, 11 శతాబ్దాలలో కాకతీయులు పరిపాలించిన కాలంనాటి నృత్య సంప్రదాయాల పునరుద్ధరణకు ఒక ప్రత్యేక ప్రాజెక్టును అకాడమీ మంజూరు చేసినట్లు అకాడమీ స్పెషల్ ఆఫీసరు శ్రీ కె. ఆర్. నరసిమహం తెల్పారు. ఈ సందర్భంలో ఈ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం జరుపబడింది. శ్రీ కె. సుదర్శన్ భరత కళాప్రపూర్ణ నటరాజ రామకృష్ణ దర్శకత్వంలో సువారు ముప్పై నిమిషాలసేపు ఆ నృత్య సాంప్రదాయాలను ప్రదర్శించి చూపారు. తర్వాత అకాడమీ అనుబంధ సంస్థ నెల్లూరుకు చెందిన శ్రీ రామకృష్ణ నాట్య మండలి 'సత్య హరిశ్చంద్ర' పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించింది. రాష్ట్రం అంతటా సంప్రదాయసిద్ధమైన వృత్తికళాకారుల నాటకాలను ప్రచారంలోకి తెచ్చే ఉద్దేశంతో వివిధ ప్రాంతాలలో 'సత్య హరిశ్చంద్ర'ను ప్రదర్శించడానికి అకాడమీ శ్రీ రామకృష్ణ నాట్యమండలికి ఆర్థిక సహాయం చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. రామమూర్తి ఐ.ఎ.ఎస్., ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అకాడమీ సాగిస్తున్న అమోఘమైన కృషిని ఆయన ప్రశంసించారు.

గడచిన పాతికేళ్లలో నాటకాల పురోగతికి సాయపడ్డ ప్రజానాట్యమండలి, ఆంధ్రనాటక కళాపరిషత్తు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం, తదితర సంస్థలు నిర్వహిస్తున్న చురుకైన భూమికను శ్రీ కె.వి.గోపాల్‌స్వామి, డాక్టర్ పి.ఎస్.ఆర్ అప్పారావు వివరించారు.

'పేరిని తాండవ నృత్యం'లో 'సత్య హరిశ్చంద్ర' నాటకంలో పాల్గొన్న కళాకారులందరినీ ప్రేక్షకులకు పరిచయంచేశారు. వారిని ఘనంగా సన్మానించారు.

శ్రీ కె.ఆర్.పరమహంస వందన సమర్పణ గావించారు.

క్రీడారంగం

76 గేముల టెన్నిస్ సెట్

డేవిస్‌కప్ చరిత్రలో అపూర్వ సంఘటన

నార్త్ లిటిల్‌రాక్, అర్కన్సాస్, ఆగస్టు 7: నిన్న లుక్కడ అమెరికా—బిలీ డేవిస్‌కప్ టెన్నిస్ డబుల్స్ మ్యాచీలో ఒక సెట్ 39—37 గేములు సాగి చరిత్ర సృష్టించబడింది. ఈ ఒక్క సెట్ ముగియడానికి మూడు గంటల 45 నిమిషాలు పట్టింది.

1900 లో డేవిస్‌కప్ పోటీల ప్రారంభమైనప్పటినుంచి ఇన్ని గేములు సాగిన సెట్ లేదు.

అమెరికన్ బోస్ ఫైనల్సులో చిలీపై అమెరికా ఈ వరకు 2—0 మ్యాచీలతో ఆధిక్యత వహించింది. నిన్నడబుల్స్ మ్యాచీలో స్మిత్, డిల్లెన్ (అమెరికా) లపై ఫిల్లాల్, కార్నెజో (చిలీ) 9—7, 39—37, 6—8, 1—5 స్వల్పాధిక్యతలో వుండగా వెలుతురు తగ్గి ఆట వాయిదా పడింది. ఈ డబుల్స్‌మ్యాచి ఇప్పటికి ఆరుగంటల సేపు సాగింది.

చెక్—ఆస్ట్రేలియా పోటీ

ప్రాగ్‌లో ఒక క్వార్టర్ ఫైనల్‌లో చెకోస్లావాకియా ఇటలీపై 4—1 మ్యాచీలతో గెలుపొందింది. ఇక సెమిఫైనల్‌లు చెకోస్లావాకియా, ఆస్ట్రేలియాలకు జరుగుతుంది.

సంగ్రహ వార్తలు

కౌలాలంపూర్‌లో సోమవారంనాడు మెర్డెకా ఫుట్‌బాల్ పోటీలు వర్షంమూలాన వాయిదా పడ్డాయి.

30 వ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలను వచ్చే నవంబర్‌లో కోళికోడ్‌లో జరపడానికి కేరళ ఫుట్‌బాల్ సంఘం కేంద్రమండలి క్వీలన్‌లో తీర్మానించింది.

సింగపూర్‌లో జరిగే ప్రపంచ ఛ్యాంపియన్‌షిప్ షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్‌కు, క్రైస్ చర్చిలో జరిగే కామన్‌వెల్త్ షటిల్ పోటీలకు భారతజట్టు పంపబడుతుందని బొంబాయిలో అధికారప్రకటన వెలువడింది. జాతీయ, అంతర్రాష్ట్ర పోటీలు గోరఖ్‌పూర్‌లో జరుగుతాయి.

అదోని వేరుశనగ, పత్తి మార్కెట్

అదోని, ఆగస్టు 6:

ఈ రోజు ఇక్కడి వేరుశనగ, పత్తి మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

వేరుశనగ మానె	రు.	83—25
వేరుశనగ కాయలు	రు.	—
వేరుశనగ పీట్టు	రు.	15—70
పత్తి గింజలు — లడ్డి	రు.	130—00
పత్తి ఫైబర్	రు.	145—00

మదనపల్లి బిసెంటు కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు

మదనపల్లి, ఆగస్టు 6: మదనపల్లి బిసెంటు థియొసాఫికల్ కళాశాలలో ఈ సంవత్సరం నుండి యం. కాం డిగ్రీ కోర్సు ను ప్రారంభించవలసిందిగా డా. పట్టాభి శేరి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ అధికారులకు సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

కీ. శే. ఆనీ బిసెంటుచే స్థాపించబడిన ఈ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సును ప్రారంభించటానికి కావలసిన సదుపాయాలు వున్నాయని ఆయన తెలియజేసినట్లు తెలుస్తున్నది.

తారల ప్రదర్శన పేరుతో సికిందరాబాదులో దగా

హైదరాబాదు, ఆగస్టు 7: పెద్ద పెద్ద చలన చిత్ర నటనటుల పేరుచెప్పి జనానికి టిక్కెట్లు అంటగట్టి చివరకు ప్రదర్శనా నిర్వహకులు మాయమైన సంఘటన మొన్న సాయంత్రం సికిందరాబాదులో జరిగింది.

నటరాజ ఆర్కెస్ట్రా, టి. వి. ఇన్‌స్టిట్యూట్ వారు సికిందరాబాదులోని 'రెయిన్ స్టార్స్' లో ఆడిటోరియంలో సినిమాతారలతో వెర్రైటీ వినోద ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీనిని సైనికుల భార్యల సంక్షేమ నిధి కోసం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

అంజా మహేంద్రు, యోగితాబాలి, ప్రదీప్ కుమార్, పహిడా రహమాన్ వంటి తారలంతా వస్తున్నారని స్థానిక వార్తాపత్రికలలో ప్రకటన లిచ్చారు.

ఆ రోజు సాయంత్రం పెద్ద పెట్టున వర్షం కురుస్తున్నప్పటికీ, జనం తమ అభిమాన నట నటులను కళ్ళారా చూసుకోవడానికి, తండోప తండాలుగా వచ్చారు. ఈ ప్రదర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన వలసిన సబ్ ఏరియా కమాండర్ బ్రిగేడియర్ ఎం. కె. బాల చంద్రన్‌తో సహా అనేకమంది సైనిక సిబ్బందితో కూడా ఈ ప్రదర్శనకి వచ్చారు. హాలంతా జనంతో నిండిపోయింది.

జనం దాదాపు మూడు గంటల సేపు నిరీక్షించినా తెరలు లేవడంగానీ, తారలు రావడంగానీ, జరుగ లేదు. సినిమా రికార్డులు మాత్రమే వెయ్యసాగారు.

బ్రిగేడియర్ బాలచంద్రన్‌తో సహా చాలా మంది అతిథులని విసుగుపుట్టి వెళ్ళిపోయారు.

జనం చూపిచూపి ఈలలు వేసి గోలచెయ్యడం మొదలు పెట్టారు. ఆ తరువాత కొందరు అక్కడవున్న పోలీసుల దగ్గరికి వెళ్ళి ఏం జరిగిందని అడిగారు. పోలీసులు అనుమానం వచ్చి స్టేడియంలోకి వెళ్ళి చూడగా అక్కడ ఎవరూ లేరు. నిర్వాహకులెవరైనా కనిపిస్తారేమోనని వెతకగా పటాయమైనట్లు తేలింది.

పోలీసులు నిన్న ఉదయం నటరాజ ఆర్కెస్ట్రా టి. వి. ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ మహేంద్ర నాథ్‌ను అరెస్టు చేశారు.

పోలీసు అసిస్టెంటు కమీషనర్ శ్రీ పి. వి. శేషగిరిరావు పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగుతోంది.

లోక్‌సభలో రఘురామయ్యపై ప్రతిపక్షాల ఆరోపణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ఒరిస్సాలో ఆకలి చావులు గురించిన ప్రశ్నను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య దాటవేశారంటూ ప్రతిపక్షాలు నేడు లోక్‌సభలో గొడవ చేశాయి.

ఈ రగడ కారణంగా ప్రశ్నోత్తరాల సమయంలో సగం కొట్టుకుపోయింది. ఆ తరువాత కూడా సభా కార్యక్రమం దాదాపు ముప్పావు గంట సేపు నిలిచిపోయింది.

ప్రతిపక్షాల వారు చేసిన ఆరోపణలు, అధిక్షేపణలు వింటూ సదిహేను నిముషాల సేపు కూచున్న తరువాత మంత్రి శ్రీ రఘురామయ్య వారి ఆరోపణలను త్రోసిపుచ్చారు. ఒరిస్సాలో ఆకలి చావులకు సంబంధించిన ప్రశ్న రావడానికి కొన్ని నిముషాల ముందు ఆ ప్రశ్న వేసిన శ్రీ పి. గంగాదేవ్‌ను సభ నుంచి బయటికి నెట్టి వేశారన్నది ప్రతిపక్షం వారు శ్రీ రఘురామయ్య మీద చేసిన ఆరోపణ. తామా విషయం చెయ్యలేదని ఆయన అన్నారు.

మంత్రి మీద చర్య తీసుకోవాలంటూ ప్రతిపక్షాలు పట్టుపట్టడంతో ఒక దశలో సభాపతి శ్రీ ధిల్లాన్ తాము శ్రీ గంగాదేవ్‌ను తమ గదిలో కలుసుకుంటామని విషయం అడిగి తెలుసుకుంటామని చెప్పారు.

సభాపతి శ్రీ గంగాదేవ్‌తో తమ గదిలో మాట్లాడి, విషయాన్ని తెలుసుకొనడాన్ని కాంగ్రెసువారు గాని, ప్రతిపక్షం వారుగాని ఒప్పుకోలేదు. మంత్రిపై ఆరోపణను సభగానీ, హక్కుల సంఘం గానీ పరిశీలించాలని ప్రతిపక్షాలు కోరాయి.

గందరగోళం ప్రారంభమైన గంట సేపు తరవాత శ్రీ గంగాదేవ్ తిరిగివచ్చారు. తమంతట తామే బయటికి వెళ్ళామని, అసలు ఇంద ప్రశ్నలు వెయ్యడంలుచుకోనందువల్ల సైక్లోస్టైల్ చేసిన సమాధానాన్ని కోరామని ఆయన చెప్పారు.

సైక్లోస్టైల్ చేయబడిన ఆ సమాధానంలో, ఈ వేసవిలో ఆకలి చావులు ఏవీగా సంభవించ లేదని ఒరిస్సా ప్రభుత్వం తెలిపిందని వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఏ. సి. సింధే తెలియజేశారు.

శ్రీ జ్యోతిర్మయిబోసు తమ ప్రకటనలో, తమను సభ నుంచి బహిష్కరించడానికి ఏ అధికారాలు వినియోగించబడినాయో, అవి ఎప్పుడు మంత్రిపై చర్య తీసుకోవడానికి వినియోగించబడటం లేదని సేల్కొనగా, అందుకు సభాపతి తమకే అధికారాలూ లేవని, అధికారాలన్నీ సభకే వున్నాయని అన్నారు. కొందరు సభ్యులు ఒక మాట అని, మరి కొందరు దానిని వ్యతిరేకించినప్పుడు తాను న్యాయం నిర్ణయం చేయలేమని సభాపతి అన్నారు.

ఏమైనా సభ్యులు రోటేము వచ్చే ఒరిస్సాలో ఆకలి చావులగురించి అరగంటసేపు చర్చ జరపవచ్చునని సభాపతి చెప్పారు.

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఆగస్టు 7:

వెండి ధరలు

వెండి కిలో గ్రాం 700—00. వెండి చిల్లర ధర 10 గ్రాం 7—10. కిలోల్ సిల్వర్ కిలో గ్రాం 690—00.

బంగారం ధరలు

14 క్యారెట్ల బంగారము 1 గ్రాం చిల్లరగా 23—00. నగల బంగారము 22 క్యారెట్లు 1 గ్రాం చిల్లరగా 36—25. 24 క్యారెట్ల శుద్ధ బంగారము 10 గ్రాములు 380—00.

వేరుశనగ నూనె

100 కిలోగ్రాములు టోకు ధర నామినల్ 750—00. అమ్మకంపన్ను అదనం. చిల్లర ధర కిలో 1 కి 8—50.

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాంలు వేసవికాంపు పంట కొత్తవి 340—00.

ఆముదం

100 కిలోగ్రాంలు తిరువత్తూరు నామినల్ టోకుధర తెలువలేదు. చిల్లర ధర 6.45 పేలం లోటస్ బ్రాండ్ 16.05 కిలోగ్రాం టిన్ను 1కి 107—00.

కొబ్బరి నూనె

క్వీలన్ ఎం. ఎస్. మాల్ టిన్ను 1కి 16—06 కిగ్రాం ఏం. 146 టు 150—00.

వేరుశనగ పిండి

69 కిలోగ్రాముల బస్తా డి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ 105—00.

నువ్వుల నూనె

ఆగమార్క్ 17 కిలోగ్రాం. 129—00
చిల్లర ధర కిలో 1కి. 8—50

చక్కెర

హోల్‌సేల్‌మార్కెట్ ధర 348టు 350—00

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 6:

నిత్య అక్టోబరు వాయిదా ధరలు:

ప్రారంభ ధర	66.25
ముగింపు ధర	66.25

యూనిట్ ట్రస్టు

బొంబాయి, ఆగస్టు 6:

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ఒకటికి అమ్మకం, కొనుగోలు ధరలు ఇలాఉండగలవు:

రు. 10—55, రు. 10—25.

నేడే దయచేయండి
అనేకనంవత్సరకముల మిత్ర వస్త్రములపై
యాభై 10 పై నుండి. 25 పై వరకు రిబేటు
సురేష్ టెక్స్‌టైల్స్
బీ.సి.రోడ్ విజయవాడ-2.

వారగుష్టు 10 విడుదల!
A
పెద్దలకు మాత్రమే
సెక్సుపేషక్ రేఖాంగటింగ్ పూర్తిప్రేమ సెక్సు చిత్రం!
ఖూన్ ఖూన్
అట్రాక్షన్ కలర్

తప్పక చూడండి!
విజయవాడ: వికోలాల్లో
139 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కే. రాఘవ
కథ, మాటలు, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: దాసరి నారాయణరావు
తారకరామా థియేటర్



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విశ్లేషణముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స అవసరములేదు!
Bensons-2141-TEL

తిరుమల టెంటుహౌస్ వారు తిరుమల శ్రీవారి ప్రొడక్షన్స్, నూజివీడు
నేడే చూడండి!
బుల్లెబ్బాయి పెళ్ళి
నిర్మాతలు: పి.పిల్లిరెడ్డి, ఎ.టి.పుణ్యకోటి దర్శకత్వం: కృష్ణమూర్తి సంగీతం: శ్రీశ్రీశ్రీ

నేడే చూడండి!
ఏ.వి.యమ్. ప్రొడక్షన్స్
పుట్టినిల్లు మెట్టినిల్లు
మహోన్నతమైన ఉత్తమ కుటుంబ చిత్రం
AVM PRODUCTIONS
విజయా రాంగనీ



శ్రీమతే రామానుజాయనమః శ్రీమతే నారాయణాయనమః
శ్రీ పెరంబూదూరులో (చెంగల్పట్టుజిల్లా, తమిళనాడు)
శ్రీ ఆదికేశవ పెరుమాళ్ల యొక్కయు, శ్రీ భాష్యకారస్వామి యొక్కయు
"అష్టబంధన సంప్రోక్షణ మహోత్సవము"
(ఇది 60 సంవత్సరములకొక పర్యాయంమాత్రం జరుగు ఉత్సవము)
* "భగవద్రామానుజ మహా క్రతువు"
(విష్ణు యాగము)
* అఖిల భారత శ్రీవైష్ణవ సమ్మేళనము
* శ్రీవైష్ణవ సాహిత్య కళా ప్రదర్శనము
ది 15-8-1973 నుండి 19-8-1973 వరకు జరుగును.
ఆసక్తి కలిగినవారు ఇందు పాల్గొనవ గోరుచున్నాము.
ఒక రోజు యజ్ఞ ఉభయమునకు రు. 216.
అష్టోత్తర సంఘ సభ్యత్వము రు. 64.
ప్రతినిధి సభ్యత్వము రు. 10.
శ్రీమన్నారాయణ రామానుజ జీయరు
శ్రీ పెరంబూదూరు, చెంగల్పట్టు జిల్లా, (తమిళనాడు)
Swastik

మీరు గనక
దీనినిత్రిప్పి చూడక
పోయిన ట్లైతే, మీరు అనుకో
వచ్చు ఇదిఒక గొప్ప విదేశీ
బ్లేడు అని కానిఇది భారత
దేశంలో
Hi-life
SUPER STAINLESS MADE IN INDIA
తయారైనదే.
ఒక బ్లేడు మీకు 25 పైసలు
డ్యూటీతో సహా స్థానిక పన్నులు అదనం

ప్రపంచంలో పొరపాటు ఇన్నిసార్లు జరిగినంత తంగా లేదు. నేడు దేశంలో ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికి అంతకంటె మించిన కారణ అవసరం.

ఆంధ్రప్రదేశ్ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. రాష్ట్రపతి పరిపాలన అనేదానికి రాష్ట్రం మొత్తంలో ఇంకా దక్షిణాది ముంపుకుగురికాలేదా. నేడు రాష్ట్రంలో ప్రతివాడు సమస్యా పరిష్కారం కోసం నిరీక్షిస్తున్నాడు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అసలు కారణం ఒక పరిష్కారాన్ని వెతకాలి లేదా లేకుండుంది.

పరిష్కారమైతే కాకపోయినా అయితే, సమస్య మరింత క్లిష్టమవుతుంది. కాని. ఇలాంటి సమస్యలో రాజకీయాలు ప్రవేశించినప్పుడు సాధారణ సమస్య మరింత క్లిష్టం కాగలదు.

పెక్కుమంది పెద్ద రాయకీయ నాయకులు హైదరాబాదు సందర్శిస్తూ అటు పశ్చిమ హైదరాబాదు. ఇటు ప్రత్యేక రాష్ట్ర వాదులలోను ఆందోళన అవసరమన్నారు. అలాగే రాష్ట్రపతి కాంగ్రెసు నాయకులతోనూ అనుసరించి రిపోర్టు పంపుతున్నారు. అనేక ప్రతిపాదనలు వస్తున్నాయి. వాటిని గురించి తర్కిస్తున్నారు.

ఎవరికి రాష్ట్రపతి పంపే సూచనలు సమస్య సమస్యకు ఈ పరిష్కారం చేయగలదని ఆశిస్తున్నారు. అందరూ పెద్దవారు